కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ గురువారం 10 అక్టోబర్ 2024
సంపుటి: 14, సంచిక: 189, పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

## కాశ్మీర్‌కు రాష్ట్ర హెూదా కోసం తొలి తీర్మానం

**కాబోయే సీఎం ఒమర్ అబ్దుల్లా ప్రకటన**



శ్రీనగర్ అక్టోబర్ 9(నిఘా న్యూస్): జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ గెలుపు అనంతరం సీఎంగా ఒమర్ అబ్దుల్లా బాధ్యతలు చేపడతారని నేషనల్ కాన్ఫరెన్స్ అధినేత ఫరూక్ అబ్దుల్లా ప్రకటించిన విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో పార్టీ ఉపాధ్యక్షుడు ఒమర్ అబ్దుల్లా మాట్లాడుతూ ..మిగతా 2లో

## గ్రూప్-1 షెడ్యూల్ విడుదల

**21 నుంచి 27 వరకు మెయిన్ పరీక్షలు**

**మధ్యాహ్నం 2 నుంచి 5 వరకు నిర్వహణ**



2

# ప్రభుత్వ పాఠశాలల్లోనే... ఉత్తమ ఉపాధ్యాయులు

## పేదలు బంగారం అమ్మి ప్రైవేటు పాఠశాలలకు పిల్లల్ని పంపే పరిస్థితి మారాలి

- అనుభవం అర్హత లేనివారే ప్రైవేటు పాఠశాలల్లో అత్యధిక శాతం
- జాతి నిర్మాతలను తీర్చిదిద్దిన క్షేత్రం ప్రభుత్వ బడి
- సమాజానికి సమర్థుల్కైన పౌరులను అందించండి
- సమాజంలో బడులే కీలక భూమిక పోషించాలి
- ప్రభుత్వ బడికి వెళ్లడమంటేనే నామోషీగా భావించడం తగదు
- కేసీఆర్ ఇంట్లో ఉద్యోగాలు ఊడగొట్టడం వల్లనే నేడు ఉద్యోగాల జాతర
- డీఎస్సీ నియాక పత్రాల అందజేతలో సీఎం రేవంత్

తెలంగాణలో 30వేల ప్రభుత్వ పాఠశాలలు ఉంటే 24లక్షల మంది, ప్రైవేటులో 10 వేల పాఠశాలలు ఉంటే 34 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు.



హైదరాబాద్ అక్టోబర్ 9 (నిఘా న్యూస్): సమర్థుల్కైన పౌరులను తీర్చిదిద్దే బాధ్యత కొత్తగా ఉద్యోగాల్లో చేరుతున్న టీచర్లపైనే ఉందని, పాఠశాలలు అందుకు వేదిక కావాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపు నిచ్చారు. మీకు వచ్చిన ఈ బాధ్యతను సమర్థంగా ఉపయోగించి సమాజానికి మంచి పౌరులను అందించాలన్నారు. కేసీఆర్ఇంట్లో ఉద్యోగాలు ఊడగొట్టడం వల్లనే ఇవాళ తెలంగాణలో కొలువుల జాతర సాగుతోందన్నారు. డీఎస్సీ విజేతలను చూస్తే దసరా పండుగ ముందే వచ్చినట్లు అనిపిస్తోందని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. టీచర్లే తెలంగాణ వారధులు. నిర్మాతలని, పేద విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దే బాధ్యత వారిపైనే ఉందని తెలిపారు. హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో డీఎస్సీ విజేతలకు ఉద్యోగ నియామక పత్రాలను సీఎం రేవంత్ స్వయంగా అందజేసారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ మాట్లాడుతూ కొత్త టీచర్లకు కీలక సూచనలు చేశారు. తెలంగాణలో 30వేల పాఠశాలలు ఉంటే 24లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. ప్రైవేటు యాజమాన్యంలో 10 వేల పాఠశాలలు ఉంటే 34 లక్షల మంది విద్యార్థులు ..మిగతా 2లో



కోరి తెచ్చుకున్న తెలంగాణలో కొరివి దయ్యాన్ని నమ్ముకోవడం వల్లనే ఉద్యోగాలు రాలే

## నిష్క్రమించిన వ్యాపార దిగ్గజం

**రతన్ టాటా కన్నుమూత**

ముంబై, అక్టోబర్ 9(నిఘా న్యూస్): వ్యాపార దిగ్గజం టాటా సన్స్ గౌరవ ఛైర్మన్ రతన్ టాటా (86) కన్నుమూశారు. గత కొన్ని రోజులు ముంబయిలోని ఓ ఆసుపత్రిలో అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన బుధవారం అర్ధరాత్రి తుది శ్వాస విడిచారు. ఆయన కొన్నిరోజులుగా అనారోగ్య సమస్యతో బాధపడుతోన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే గత కొన్నిరోజులుగా ముంబయిలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. రతన్ టాటా మరణించిన విషయాన్ని హర్ష గొయెంకా ఎక్స్ వేదికగా అధికారికంగా ప్రకటించారు. వ్యాపార సామ్రాజ్యంలో తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు రతన్ టాటా. కేవలం వ్యాపారంలోనే కాకుండా దాతృత్వంలో కూడా తనకు ఎవరు సాటిలేరని నిరూపించుకున్నారు రతన్ టాటా. రతన్ టాటా ఎంతో ఉదారమైన వ్యక్తి. 86ఏళ్ల రతన్ టాటా 28 డిసెంబర్ 1937న జన్మించారు. విదేశాల్లో చదువు పూర్తయిన తర్వాత రతన్ టాటా మొదట టాటా గ్రూప్ కంపెనీ టాటా ఇండస్ట్రీస్‌లో అసిస్టెంట్‌గా చేరారు. ఆ తర్వాత కొన్ని నెలలపాటు జంషెడ్‌పూర్‌లోని టాటా ప్లాంట్‌లో శిక్షణ తీసుకున్నారు.. శిక్షణ పూర్తయిన తర్వాత, రతన్ టాటా తన బాధ్యతలను నిర్వహించడం ప్రారంభించాడు. మొదట టాటా గ్రూప్‌లో అసిస్టెంట్‌గా చేరారు. రతన్ టాటా..1991 మార్చి నుండి డిసెంబర్ 2012 వరకు టాటా సన్స్ ఛైర్మన్‌గా రతన్ టాటా.. టాటా గ్రూప్‌ను నడిపించారు. 2008లో, రతన్ టాటాను భారత ప్రభుత్వం దేశం రెండవ అత్యున్నత పౌర పురస్కారమైన పద్మ విభూషణ్‌తో సత్కరించింది.



## దోచుకోవడం కోసమే మూసీ ముచ్చట



- ఎన్నికల హామీలను ఎగ్గొట్టిన కాంగ్రెస్
- హామీలకు పైసలు లేకున్నా మూసీ అభివృద్ధికి ప్రణాళిక
- రేవంత్ సర్కార్‌పై కేటీఆర్ విమర్శలు

హైదరాబాద్ అక్టోబర్ 9 (నిఘా న్యూస్):అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు పైసలు లేవంట కానీ మూసీ ప్రక్షాళన కోసం రూ. లక్షా 50 వేల కోట్లు ఖర్చు చేస్తాడంట అని రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. కాంగ్రెస్ సీనియర్ లీడర్ మహమ్మద్ అలావుద్దీన్ పటేల్ సహా ఆయన అనుచరులు తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సమక్షంలో ..మిగతా 2లో

## దుర్గమ్మకు పట్టు వస్త్రాలు సమర్పించిన బాబు



- చంద్రబాబుతో పాటు లోకేష్ దంపతుల పూజలు
- నదుల అనుసంధానం త్వరగా పూర్తి కావాలని మొక్కులు

విజయవాడ అక్టోబర్ 9(నిఘా న్యూస్): రాష్ట్ర ప్రజలందరికీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. బుధవారం సతీసమేతంగా దుర్గమ్మకు సీఎం పట్టువస్త్రాలు సమర్పించారు. భువనేశ్వరి, లోకేశ్ దంపతులు పాల్గొన్నారు. ఎప్పుడూ ఊహించని విధంగా కృష్ణానదికి వరద వచ్చిందన్నారు. త్వరలోనే కృష్ణ, పోలవరం, నదుల అనుసంధానం ఉంటుందని అమ్మ దయ వలన త్వరలో పూర్తి చేయాలని దుర్గమ్మను కోరినట్లు చెప్పారు. మూలా నక్షత్రం సందర్భంగా అమ్మవారి దర్శనానికి వచ్చిన ప్రతి భక్తులకు లడ్డు ప్రసాదం ఉచితంగా ఇస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడిరచారు. అమ్మవారి దర్శనానంతరం సీఎం మీడియాతో మాట్లాడుతూ అమ్మవారి జన్మనక్షత్రం అయిన బుధవారం అమ్మవారిని దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. దసరా ఉత్సవాల సందర్భంగా అమ్మవారికి పట్టువస్త్రాలు పెట్టడం ఆనవాయితీ అని చెప్పుకొచ్చారు. తిరుపతి తరవాత రెండో అతిపెద్ద దేవాలయం దుర్గగుడి అని తెలిపారు. దేవాలయాల్లో పవిత్రతను కాపాడుకోవడం అందరి బాధ్యత అని అన్నారు. ఈసారి ఉత్సవ కమిటీ కాకుండా సేవ కమిటీ వేశామన్నారు. ఉత్సవాల్లో భాగంగా నిన్నటి వరకు 5,85,651 ..మిగతా 2లో

## ఈవీఎంలపై జగన్‌కు అనుమానాలు

- హర్యానా ఫలితాలు ఏపీలాగే అనుమానాస్పదంగా ఉన్నాయి
- అనేక దేశాల్లో ఇప్పటికీ బ్యాలెట్ పేపర్లే వాడకం
- ఎక్స్‌లో పోస్ట్ చేసిన వైకాపా అధినేత జగన్




అమరావతి అక్టోబర్ 9(నిఘా న్యూస్): హర్యానా ఎన్నికల ఫలితాలపై ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి అనుమానం వ్యక్తం చేశారు. ఏపీలో వచ్చినట్లుగానే అక్కడ కూడా ఆశ్చర్యకరమైన ఫలితాలు వచ్చాయని అన్నారు. ప్రపంచంలో చాలా అభివృద్ధి చెందిన దేశాలు బ్యాలెట్లతోనే ఎన్నికలు జరుపుతున్నాయన్నారు. ప్రజాస్వామ్యంపై నమ్మకం కలిగించేందుకు బ్యాలెట్లతో ఓటింగ్ జరపాలని జగన్ కోరారు. తన ట్వీట్‌ను దాదాపుగా అన్ని రాజకీయ పార్టీలకు జగన్ ట్యాగ్ చేశారు. ప్రజల అభిప్రాయాలకు వ్యతిరేకంగా హర్యానా ఎన్నికల ఫలితాలు ఉన్నాయని జగన్ ఎక్స్‌లో ట్వీట్ చేశారు. ఏపీలోలాగే హర్యానాలో ఎన్నికల ఫలితాలు వచ్చాయన్నారు. ఫలితాలు ప్రజలను గందరగోళానికి గురిచేస్తున్నాయని, ఇప్పటికే ఎన్నికల ఫలితాలపై కోర్టుల్లో కేసులు నడుస్తున్నాయని జగన్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. ప్రజాస్వామ్య దేశంలో డెమోక్రసీ ప్రబలంగా ఉండటమే కాకుండా ..మిగతా 2లో

## జగన్ ఏపీకి పట్టిన అతిపెద్ద అరిష్టం

**ఈవీఎంలపై జగన్ సిగ్గులేని మాటలు**

**వరదలొస్తే పదిరోజులు బురదలోనే ఉన్నా.. జమిలి ఎన్నికలు మంచిదేనన్న చంద్రబాబు**

అమరావతి అక్టోబర్ 9(నిఘా న్యూస్): ఈవీఎంలపై చెత్త మాటలు మాట్లాడటానికి జగన్‌కు సిగ్గుండాలంటూ వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌పై సీఎం చంద్రబాబు తీవ్రస్థాయి లో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఘాటైన పదజాలంతో విరుచుకు పడ్డారు. జగన్ రాష్ట్రానికి పట్టిన అతిపెద్ద అరిష్టం అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అసభ్య పదజాలానికి మారు పేరుగా వైసీపీ మారితే బూతుల్ని పేటెంట్‌గా వైసీపీ నాయకులు తీసుకుంటున్నారంటూ విమర్శించారు. విశాఖ ఉక్కు పరిశ్రమకు జరుగుతున్న నష్టంపై ఒక్కసారి కూడా నోరుమెదపని వారు, ఇప్పుడు తమను విమర్శిస్తారా అని ప్రశ్నించారు. విజయవాడలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎట్టి పరిస్థితుల్లోనూ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ కాకూడదని, అదే సమయంలో నష్టాలకు ప్రత్యామ్నాయాలు ఆలోచించాలని సీఎం చంద్రబాబు అన్నారు. మొన్నటి వరదల్లో 10 రోజులు బురదలోనే ఉన్నామన్న సీఎం చంద్రబాబు. వరదల సమయంలో ప్రతిపక్ష నేతలు ఎక్కడ ఉన్నారు. అంటూ నిలదీశారు. ప్రకృతి విపత్తులు వచ్చినప్పుడు ఇబ్బందులు సహజమన్నారు. వరద విరాళాలు రూ.450 కోట్లు వచ్చాయని సీఎం వెల్లడిరచారు. హరియాణాలో భాజపా హ్యాట్రిక్ విజయం ఎన్డీయేకు శుభసూచి కమని చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రధాని మోదీపై నమ్మకం ఉంచిన ప్రజలు. సుస్థిరత, అభివృద్ధికే ఓటేశారన్నారు. అటు జమ్మూ కశ్మీర్‌లోనూ బలమైన పార్టీగా భాజపా ఎదిగిందన్నారు. భాజపాకు ఓట్ల శాతం బాగా పెరిగిందని చెప్పారు. మంచి పనులు చేసే ప్రభుత్వాలను ప్రజలు ..మిగతా 2లో






## కనీస బాధ్యత లేకుండా... భూమి మీద జీవనం తగదు

- భవిష్యత్ తరలా కోసం మనమంతా కష్టపడాలి
- పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఆధ్వర్యంలో సదస్సు
- డిప్యూడి సీఎం పవన్ కళ్యాణ్

విజయవాడ అక్టోబర్ 9(నిఘా న్యూస్): రానున్న ఐదేళ్ల కాలంలో ఎంతవరకు కాలుష్యాన్ని నియంత్రించాలనే అంశంపై ఆలోచన చేస్తున్నామని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలిపారు. నేను పర్యావరణ ప్రేమికుడిని, ప్రకృతి బాగుండాలని కోరుకునే వ్యక్తిని. ప్రకృతి ప్రేమికులు ఎంత తపన పడతారో నాకు తెలుసు. భూమి మీద కనీస బాధ్యత లేకుండా మనం జీవనం సాగిస్తున్నాం. భూమిని మనం సొంతం చేసుకోవడం కాదు. భూమే ఏదొకనాటికి మనలను సొంతం చేసుకుంటుందని అన్నారు. పరిశ్రమల ఏర్పాటు, పర్యావరణ పరిరక్షణపై ..మిగతా 2లో

## మాదిగలను మోసం చేసిన రేవంత్

ఎస్సీ వర్గీకరణ చేయకుండా డిఎస్సీ నియామకాలు ప్రభుత్వ తీరుకు నిరసనగా ఎమ్మార్పీఎస్ ఆందోళన ఇందిరాపార్క్ వద్ద మందకృష్ణను అడ్డుకున్న పోలీసులు


2

## ఎస్సీ వర్గీకరణ అమలుకు నిర్ణయం

**ఏకసభ్య కమిషన్ 60 రోజుల్లో నివేదిక అందజేయాలి**

హైదరాబాద్ అక్టోబర్ 9(నిఘా న్యూస్): తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ అమలు కోసం 60 రోజుల్లో నివేదిక ఇచ్చేలా ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆ నివేదిక వచ్చాకే కొత్త ఉద్యోగ ..మిగతా 2లో



## ధాన్యం సేకరణపై... మంత్రివర్గ ఉపసంఘం

హైదరాబాద్ అక్టోబర్ 9(నిఘా న్యూస్): ధాన్యం సేకరణకు సంబంధించిన పలు అంశాలపై అధ్యయనం చేసి సిఫార్సులు చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించింది. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వరరావుతో ..మిగతా 2లో



# నేటితరం నాయకులకు... జక్కంపూడి స్ఫూర్తి ప్రదాత

- 13 వ వర్ధంతి సందర్భంగా జక్కంపూడి విగ్రహా నికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ప్రముఖులు



**కోరుకొండ, అక్టోబర్ 9 (నిఘా న్యూస్):** దివంగత నేత,రాష్ట్ర మాజీ మంత్రి జక్కంపూడి రామ్మోహన రావు ఆశయాల సాధనకు తమ కుటుంబం కృషి చేస్తుందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగ అధ్యక్షులు, రాజానగరం మాజీ శాసనసభ్యులు జక్కంపూడి రాజా పేర్కొన్నారు. బుధవారం రాజమహేంద్రవరం కంబాల చెరువు సెంటర్ నందు కోడి కోట ఆధ్వర్యంలో దివంగత నేత జక్కంపూడి రామ్మోహన రావు 13వ వర్ధంతిని పుష్కరించుకుని మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా,రౌతు సూర్యప్రకాశరావు, రాజమహేంద్ర వరం పార్లమెంటరీ ఇన్చార్జి గూడూరు శ్రీనివాస్, హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ షర్మిల రెడ్డి,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీనాయకులు రాయపు రెడ్డి చిన్న,నందేపు శ్రీనివాస్ మాజీ కార్పొరేటర్లు, నాయకులు కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని జక్కంపూడి రామ్మోహనరావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జక్కంపూడి రాజా మాట్లాడుతూ తన తండ్రి రాజకీయ ప్రస్థానం అంతా దివంగత నేత వై.ఎస్ రాజశేఖర రెడ్డితోనే కొనసాగడం జరిగిందన్నారు. తన తండ్రి జక్కంపూడి రామ్మోహన్ రావు ఒక సామాన్య కార్యకర్తగా రాజకీయాలలో తన ప్రస్థానాన్ని ప్రారంభించి, రాష్ట్ర క్యాబినెట్ మంత్రి గా ఎదగడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ గూదూరి శ్రీనివాస్ మాట్లాడుతూ జక్కంపూడి రామ్మోహన్రావు నిత్యం ప్రజలతో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, జన నేతగా చిరస్మరణీయులు అన్నారు. నిత్యం ప్రజలతో ఉండే జక్కంపూడి రామ్మోహన్రావు పోరాట యోధుడిగా ఎన్నో సమస్యల పరిష్కారానికి కృషి చేశారని, ఆయన మార్గం అనుసరణీయ మని, పేద ప్రజల అభివృద్ధి కోసం ఆయన చూపిన బాటలో నడవాలన్నారు. సమిష్టి ప్రజా ఉద్యమాల ద్వారా సమాజ అభివృద్ధికి పాటుపడిన జక్కంపూడి ఆశయాలు ఆచరణీయమని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఇసుకపల్లి శ్రీనివాస్, బొంతా శ్రీహరి,అడపా అనిల్,కోడి కోట,చల్లా సావిత్రి మాసా రామ జోగి, సునీల్,గుంటముక్కల రాజు మానే దొరబాబు, సోము,లాయర్ ధర్మ, కాస్సే రాజేష్ సురేష్ కె.ఎల్ నరసింహారెడ్డి,పేపర్ మిల్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# నరేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ నేతలు



**కూకట్ పల్లి, అక్టోబర్ 9 (నిఘా న్యూస్):** బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డా. కొరదల నరేష్ కు రాష్ట్ర స్థాయి నాయకుల నుంచి నిజయోజక వర్గ నాయకుల వరకు జన్మ దిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడుతూ రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో గ్రేటర్ హైదరాబాద్ జిఎచ్ఎంసి పిఠాన్ని కైవసం చేసుకోవడానికి భూతు లెవల్ వరకు ప్రతి ఒక్కరు కష్టపడాలని బిజెపి నాయకులను కోరారు. గ్రేటర్ లో బిజెపి గతంలో మంచి సీట్లు సాధించామని, కొద్దిలోనే మేయర్ పీఠాన్ని కోల్పోయామని ఆయన పేర్కొన్నారు. ఈ సారి ఖచ్చితంగా జిఎచ్ఎంసిని కైవసం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు బుచ్చిరెడ్డి, జిల్లా కార్యదర్శి హరికృష్ణ, బిసి మోర్చా నాయకులు దుర్గా ప్రసాద్, డివిజన్ అధ్యక్షులు భూపాలరెడ్డి, నర్సింగరావు సీనియర్ నాయకులు పర్వతాలు, యాదవ్, మనోజ్, జిల్లా అధికార ప్రతినిధి వేణు యాదవ్, సాయి, రాజిరెడ్డి శ్రీకాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పచ్చని పంట పొలాలలో ఫార్మాసిటీని ఒప్పుకోము

### కొడంగల్ ఫార్మా ఆందోళన నేపథ్యంలో ముందస్తు అరెస్టులు



**షాద్ నగర్/కేశంపేట, అక్టోబర్ 9 (నిఘా న్యూస్):** బీఆర్ఎస్ యువ నాయకులు, కేశంపేట మాజీ ఎంపీపీ వై.రవీందర్ యాదవ్, వై.మురళీ కృష్ణ యాదవ్ లను బుధవారం కేశంపేట పోలీసులు ముందస్తుగా హౌస్ అరెస్ట్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి నియోజకవర్గంలో ఫార్మాసిటీ కోసం చేపడుతున్న భూసేకరణ వివరాలను తెలుసుకునేందుకు రైతులతో కలిసి బీఆర్ఎస్ నాయకులు పాదయాత్ర చేపట్టిన నేపథ్యంలో ఏలాంటి ఆందోళన కార్యక్రమాలు నిర్వహించకుండా ఉండేందుకు వారిని కేశంపేట మండలం ఎక్లాసఖాన్ పేట గ్రామంలోని తమ సొంత నివాసంలో అరెస్టు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ వై.రవీందర్ యాదవ్ మాట్లాడుతూ పచ్చటి పంట పొలాలను ఫార్మాసిటీ పేరుతో ప్రభుత్వం దోచుకునేందుకు ప్రయత్నించడాన్ని నిరసిస్తూ రైతుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాదయాత్ర చేపడితే కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ అరెస్టులతో బెదిరింపులకు దిగుతుందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో నిరసన తెలిపే హక్కు అన్ని వర్గాల ప్రజలకు ఉంటుందని, రైతుల సంక్షేమం కోసం పాటు పడవలసిన ప్రభుత్వం రైతుల భూములను తీసుకునేందుకు ప్రయత్నించడాన్ని ఆ ప్రాంత రైతులు జీర్ణించుకోలేక పోతున్నారని వాపోయారు. బాధిత రైతులకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని, రైతుల పక్షాన పార్టీ నాయకులు, కార్యకర్తలు పనిచేస్తారని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# నేటి తరం యువతకు వీరస్వామి ఆదర్శం

### చంచల్ గూడ జైలు సూపరింటెండ్ శివకుమార్ గౌడ్




**చంచల్ గూడ, అక్టోబర్ 9 (నిఘా న్యూస్):** ఉమ్మడి వరంగల్ మహబూబాబాద్ జిల్లాకు చెందిన మాతంగి వీరస్వామికి కాకతీయ యూనివర్సిటీ డాక్టరేట్ సాధించడంపై చంచల్ గూడ జైలు సూపరిండెంటెంట్ శివకుమార్ గౌడ్ తన కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. అనంతరం శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ విద్యకు, వయస్సుతో సంబంధం లేదని చెప్పడానికి వీరస్వామి మంచి ఉదాహరణ అన్నారు. నేటి తరం యువత మాతంగి వీరస్వామిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. మాతంగి వీరస్వామి అభ్యుదయ కవి, విమర్శకుడు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం మాజీ ఉప కులపతి ప్రొఫెసర్ ఎస్వీ సత్యనారాయణ రచనలు, పరిశీలన అనే అంశంపై ప్రొఫెసర్ బన్న అయిలయ్య పర్యవేక్షణలో పరిశోధన చేశారు. మాతంగి వీరస్వామి హైదరాబాద్ రేంజ్ డిఐజీ కార్యాలయంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గా పనిచేస్తున్నారు.

# అన్నా క్యాంటీన్లో కలెక్టర్ భోజనం



**శ్రీకాకుళం, అక్టోబర్ 9 (నిఘా న్యూస్):** జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్న క్యాంటీన్లో బుధవారం మధ్యాహ్నం భోజనం చేశారు. శ్రీకాకుళం జిల్లా కేంద్రంలోని ఏడు రోడ్ల కూడలి వద్ద ఉన్న అన్న క్యాంటీన్లో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ తో కలసి స్వయంగా ప్లేట్లు పట్టుకొని సామాన్యుడిలా క్యూ లైన్లో నిలబడి అక్కడి భోజనం రుచి చూశారు.భోజనం వేడిగా, రుచిగా ఎంతో బాగుందని ప్రశంసించారు.పేద ప్రజల కడుపు నింపేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్నక్యాంటీన్ల ద్వారా కేవలం 5 రూపాయలకే నాణ్యతతో కూడిన అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనం అందజేస్తోందన్నారు. అక్షయ పాత్ర నిర్వాహకులను పలుప్రశ్నల ంఅడిగికొన్నిసూచనలుచేశారు. క్యాంటీన్ ఆవరణలో పారిశుద్ధ నిర్వహణ పక్కాగాఉండాలనిమున్సిపల్ అధికారులను ఆదేశించారు. వడ్డించేవారు, పాత్రలు, ప్లేట్లను శుభ్రం చేసేవారు ఒకేసారి రెండు పనులు చేయరాదని, ఎవరికి వారు కేటాయించిన విధుల్లో మాత్రమే ఉండాలని స్పష్టం చేశారు. అనంతరం క్యాంటీన్ ఆవరణలో పలువురిని భోజనం నాణ్యత, మంచినీరు, పరిశుభ్రత, ఇతరసౌకర్యాలవివరాలనుకలెక్టర్అడిగి తెలుసుకున్నారు.

## డీసీపీని కలిసిన తుక్కుగూడ చైర్ పర్సన్



**పహాడీషరీఫ్, అక్టోబర్ 9 (నిఘా న్యూస్):** తుక్కుగూడ మునిసిపల్ నూతన చైర్ పర్సన్ బరిగెల హేమలత రాజు గౌడ్ మహేశ్వరం డీసీపీ సునీతా రెడ్డిని డిసిపి కార్యాలయం లో మర్యాద పూర్వకంగా కలిశారు. తుక్కుగూడ శాంతిభద్రత విషయంలో చైర్ పర్సన్ సునీత రెడ్డితో చర్చించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ బిజెపి ప్రెసిడెంట్ రచ్చ లక్ష్మణ్, కౌన్సిలర్ రాజమోని రాజు జనరల్ సెక్రటరీ కృష్ణ గౌడ్, జాపాల సుధాకర్ కృష్ణ, బీజేవైం ప్రెసిడెంట్ బరిగెల రాకేష్ గౌడ్ బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## వెలుగు గుట్ట ఆలయ చైర్మన్ గా జన్ని రఘు

### ప్రమాణ స్వీకారం చేసిన ఆలయ కమిటీ చైర్మన్, సభ్యులు



**ఉప్పల్, అక్టోబర్ 9 (నిఘా న్యూస్):** వెలుగు గుట్ట శ్రీమల్లికార్జున స్వామి దేవాలయంలో బుధవారం కొత్తగా ట్రస్ట్ బోర్డ్ ఏర్పడింది. ఆలయ నూతన చైర్మన్ గా జన్ని రఘు కురుమ నియమితులయ్యారు. సభ్యులుగా పైట మురళీకృష్ణ, సోమ బాలమణి, మడద రమేష్ బాబు, గన్నారం విజయకుమార్, రొడ్ల శ్రీకాంత్ రెడ్డి, సోము జంగయ్య, కొండూరి రమేష్ శర్మ దుర్గామాత పూజారి ట్రస్ట్ బోర్డ్ మెంబర్లుగా నియమితులయ్యారు. వీరందరూ దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ మధుసూదన్, ఆలయ ఈవో రమాదేవి కార్యనిర్వాహణాధికారి సమక్షంలో పదవీ స్వీకారం చేశారు.

## సరస్వతి దేవిగా దర్శనమిచ్చిన మహంకాళి అమ్మవారు




**అంబర్ పేట్, అక్టోబర్ 9(నిఘా న్యూస్):** దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూల నక్షత్రం 7వ రోజు అంబర్ పేట మహంకాళి అమ్మవారు సరస్వతి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు, కుంకుమార్చన, హెూమాధి కార్యక్రమాలు జరిగాయి. కుంకుమార్చన కార్యక్రమంలో వందలాది మంది మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవాలయంలో చిన్నారులచే అక్షరాభ్యాసం చేయించారు. విద్యార్థులకు పెన్నులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన సేవాసమితి చైర్మన్ జ్ఞానేశ్వర్ గౌడ్, వైస్ చైర్మన్ లక్ష్మణ్ గౌడ్, చీఫ్ అడ్వైజర్ దుర్గాప్రసాద్ రెడ్డి, అధ్యక్షుడు శంకర్ గౌడ్, ఉపాధ్యక్షుడు రంగంపల్లి రాజు, ప్రధాన కార్యదర్శి బింది మల్లికార్జున్ గౌడ్, కార్యదర్శి చెంగలి సుధాకర్, కార్యనిర్వాహక కార్యదర్శి దోమకొండ కిషోర్, కోశాధికారి గడ్డం శ్రీధర్ గౌడ్ తదితరులు పాల్గొని భక్తులకు అసౌకర్యం కలకుండా చర్యలు తీసుకున్నారు. అంబర్ పేట ఇన్స్పెక్టర్ అశోక్ ఆధ్వర్యంలో దేవాలయం వద్ద గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## సద్దుల బతుకమ్మకు భారీ ఏర్పాట్లు: బన్నాల



**చిలుకానగర్, అక్టోబర్ 9 (నిఘా న్యూస్):** చిల్కానగర్ డివిజన్ లోని బతుకమ్మ సంపు పనులను కార్పొరేటర్ బన్నాల గీత బుధవారం పర్యవేక్షించారు. చిల్కానగర్ డివిజన్లోని బ్యాంక్ కాలనీ పార్కులో సద్దుల బతుకమ్మకు భారీ ఏర్పాట్లు చేస్తున్నామని కార్పొరేటర్ గీత తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకొని ప్రతి కాలనీకి, బతుకమ్మ నిమజ్జనానికి కావలసిన ప్లాస్టిక్ కవర్లను అదేవిధంగా జెసిపి తో గుంటలు ఏర్పాట్లు అదేవిధంగా సంపుల వద్ద బతుకమ్మ ఆడే ప్రాంగణంలో సోడియం పేపర్ లైట్ల ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అన్ని కాలనీల, బస్తీ అసోసియేషన్ కార్యవర్గానికి ప్లాస్టిక్ కవర్లు కార్పొరేటర్ కార్యాలయంలో పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఏదుల్ల కొండల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కొక్కొండ జగన్ శ్యామ్ బాలు బంటి పలు కాలనీల బస్తీల అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## నల్ల పోచమ్మ దేవాలయంలో కార్పొరేటర్ల పూజలు



**హబ్సిగూడ, అక్టోబర్ 9 (నిఘా న్యూస్):** హబ్సిగూడ డివిజన్ పరిధిలోని రామ్ రెడ్డి నగర్ లోని శ్రీ శ్రీ నల్లపోచమ్మ దేవాలయాన్ని హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన కార్పొరేటర్ బండారు శ్రీవాణి దేవినవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం సందర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు కార్పొరేటర్ లను శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి చెల్లోజు ఎల్లాచారి మహేష్ ,స్థానికులు పెంటవల్లి ఎంకన్న, లక్ష్మణ్, నాగరాజు నందిగంటి శివ,నందికంటి రవి,గణేష్, శ్రీనివాస్ చారి,అశోక్, తదితరులు పాల్గొన్నారు.



శ్రీ కృష్ణ సంఘం అసోసియేషన్ జిల్లెల్ గూడ దాసరి నారాయణ కాలనీ లో ప్రతిష్ఠించిన దుర్గామాత అమ్మవారి పూజలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, సిద్దాల భరత్, గోపి యాదవ్, రాజు తదితరులు.

*–బాలాపూర్, అక్టోబర్ 9 (నిఘా న్యూస్):*

## ఈడబ్ల్యూఎస్ కోటాను నిర్ధారించండి

### టీజీ శ్రీనివాస్, బిసి సమాజ్



**షాద్ నగర్, అక్టోబర్ 9 (నిఘా న్యూస్):** ఓసీలలో ఈడబ్ల్యూఎస్ లు ఎంతమంది ఉన్నారు. అనే విషయాన్ని ప్రకటించాలని మొత్తం తెలంగాణలో ఓసీలు 6.98 శాతం మాత్రమే ఉన్నారు వారిలో ఈడబ్ల్యూఎస్ లు 1.8 శాతం మాత్రమే ఉన్నారని 2014 సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం ఒక్క అంచనా ఉన్నది.కానీ ప్రభుత్వం వారికి 10 శాతం రిజర్వేషన్లు కల్పిస్తుంది అందువలన బీసీలకు నష్టం జరుగుతుంది, మొన్న జరిగిన టీచర్ నియామకాలలో బీసీలు అత్యధికంగా ఉద్యోగాలు రాకుండా పోయినాయి. 75 ఏళ్లుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అన్యాయం చేస్తూనే ఉన్నాయి. 60 శాతం ఉన్న బీసీలకు 27 శాతం రిజర్వేషన్లు ఉద్యోగాలలో కల్పిస్తున్నాయి. స్థానిక సంస్థలో 22శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్నాయి. రెండుశాతం ఉన్న ఓసి(ఈడబ్ల్యూఎస్) లకు 10శాతం రిజర్వేషన్లు కల్పించడం అంటే బీసీలకు అన్యాయం చేయటమే. సమస్యపై సమీక్షించి వారు ఎంత శాతం ఉంటే అంత శాతం రిజర్వేషన్లు కల్పించాలి, బీసీలకు కూడా అదే విధంగా న్యాయం చేయాలి.

## రామంతాపూర్ భగాయత్ వాసుల్లో సంబురం

### సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన కాలనీ వాసులు



**రామంతాపూర్, అక్టోబర్ 9 (నిఘా న్యూస్):** రామంతాపూర్ లోని భగాయత్ కాలనీ వాసులకు సీఎం రేవంత్ రెడ్డి దసరా కానుకను ప్రకటించారు.భగాయత్ లోని కాలనీలలో ఇళ్ల నిర్మాణానికి అనుమతులకు ఏళ్ల తరబడి ఉన్న ఆటంకం తొలగిపోయింది.ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి చొరవతో సీఎం రేవంత్ రెడ్డి భగాయత్ సమస్య పరిష్కారానికి మార్గం సుగమం అయింది. ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఇళ్ల నిర్మాణాలకు అనుమతులను ఇవ్వడంతో పాటు మౌలిక సదుపాయాలను కూడా కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. దీంతో బుధవారం పరమేశ్వర్ రెడ్డి కాలనీ వాసులతో సమావేశమయ్యారు. కాలనీల వాసులు ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి, పరమేశ్వర్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో రామంతాపూర్ బాగాయత్ వాసులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## దుర్గామాత పూజలో బీఆర్ఎస్ నాయకులు




**బాలాపూర్, అక్టోబర్ 9 (నిఘా న్యూస్):** శరన్నవరాత్రుల సందర్భంగా మీర్పేట్ కార్పొరేషన్ జిల్లెల్ గూడ నవభారత్ యూత్ అసోసియేషన్ ఆర్గనైజర్ హరికాంత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన అమ్మవారి మండపంలో దేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా అమ్మవారికి కార్పొరేటర్ ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్, బీఆర్ఎస్ అధ్యక్షులు ఆర్కల కామేష్ రెడ్డి, స్థానిక బీఆర్ఎస్ నాయకులు వెంకటేశ్వర స్వామి దేవాలయ ధర్మకర్త మాధరి రమేష్ విశిష్ట పూజలు, కుంకుమార్చన నిర్వహించారు. అమ్మవారి దివ్య ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుకున్నారు.

## ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా సంగిశెట్టి క్రిస్టఫర్



**భువనగిరి, అక్టోబర్ 9 (నిఘా న్యూస్):** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడిగా రెండవసారి ఎన్నికైన భువనగిరి జిల్లా కేంద్రానికి చెందిన సంగిశెట్టి క్రిస్టఫర్ ను రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ బుధవారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా క్రిష్టఫర్ మాట్లాడుతూ నా నియామకానికి సహకరించి నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు ఉద్యమకారులకు రావలసిన హక్కుల కోసం తన వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు. నిజమైన ప్రతి ఉద్యమకారుడికి న్యాయం జరిగేంతవరకు తాను పనిచేస్తానని అన్నారు.




అంబర్ పేట్ పోచ్చమ్మ బస్తీ స్వామి దయానంద యంగ్ మేన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దేవి నవరాత్రి ఉత్సవాలలో సందర్భంగా శ్రీ మహా లక్ష్మీ దేవి అలంకరణ సుమారు 11లక్షల రూపాయలతో భక్తులకు దర్శనం ఇచ్చారు.

*-అంబర్ పేట, అక్టోబర్ 9 (నిఘా న్యూస్):*

## బతుకమ్మ పండుగకు సర్వం సిద్ధం

### బతుకమ్మలను నిమజ్జనం చేయడానికి తాత్కాలిక నీటి తొట్టిల ఏర్పాటు



**అంబర్ పేట్, అక్టోబర్ 9 (నిఘా న్యూస్):** దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం జరిగే బతుకమ్మ వేడుకలకు జిహెచ్ఎంసి అంబర్ పేట్ సర్కిల్ అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. బతుకమ్మలను నిమజ్జనం చేయడానికి వీలుగా సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో తాత్కాలిక నీటి తొట్టిలను( పాండ్ లను) ఏర్పాటు చేశారు. బతుకమ్మ కుంట, అంబర్ పేట్ మహంకాళి టెంపుల్, పోచమ్మ బస్తీ, పటేల్ నగర్,ప్రేమ్ నగర్,గోల్నాక తదితర ప్రాంతాల్లో ఇసుక సంచులతో తాత్కాలిక నీటి తొట్టిలను ఏర్పాటు చేసి అందులో నీటిని నింపారు. బతుకమ్మ పండుగ సందర్భంగా పారిశుధ్య సమస్య తలెత్తకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారు. డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ మారుతి దివాకర్ ఆధ్వర్యంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హేమలత పర్యవేక్షణలో బతుకమ్మ పండగ ఏర్పాట్లు జరుగుతున్నాయి.

## బాధిత కుటుంబానికి సహాయం



**కారేపల్లి, అక్టోబర్ 9 (నిఘా న్యూస్):** ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన బాధ్యత కుటుంబానికి వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఆదేశానుసారం బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు గౌస్ పాషా 5 వేలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. గుట్టకిందగుంపు గ్రామానికి చెందిన ఉండం సూర్యనారాయణ, సుగుణ దంపతులు కొద్ది రోజుల క్రితం బైక్ ప్రమాదంలో మరణించారు. గురువారం వారి దశదిన కర్మలకు ఆర్థిక సహాయం వారి కుటుంబానికి గ్రామస్థులతో కలసి అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు షేక్ జానీ, ఉండం రాఘవులు, ఉండం నరసింహారావు, ఉండ ఈశ్వరమ్మ, షేక్ అలీ, పటాన్, రసూల్ తదితరులు పాల్గొన్నారు.

## నేంద్రగుంట... శ్రీమూల స్థానమ్మ ఆలయంలో సరస్వతిదేవి పూజ



**చంద్రగిరి, అక్టోబర్ 9 (నిఘా న్యూస్):** పాకాల మండలంలో నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నేంద్రగుంట శ్రీమూల స్థానమ్మ ఆలయంలో సరస్వతిదేవి పూజ నిర్వహించిన కనుమూరి సురేష్ కుమార్ కుటుంబ సభ్యులు బుధవారం నిర్వహించారు. పూజ నైవేద్య కార్యక్రమాలు ఆలయ నిర్వాహకులు శ్రీమూలస్థానమ్మ దేవి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించారు.భక్తులకు నంగా పద్మజ కుటుంబ సభ్యులు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అక్టోబర్ మూడవ తేదీ గురువారం నుండి 12వ తేదీ శనివారం వరకు నేంద్రగుంట శ్రీమూలస్థానమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించబడ తాయని పేర్కొన్నారు. అలాగే అమ్మవారికి అభిషేకం చేసి,నైవేద్యం సమర్పించి భక్తులు మొక్కులు తీర్చుకున్నారు.ఈ కార్యక్రమంలో శ్రీమూలస్థానమ్మ దేవి ఆలయ కమిటీ అధ్యక్షుడు బాలనాగేంద్ర నాయుడు,ఆలయ పూజారి రమేష్ నాయుడు, బోయపాటి నాగరాజు నాయుడు, మనోహర్ నాయుడు, ధనంజయ నాయుడు, ఉమాపతి నాయుడు భక్తులు గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## కోట మైసమ్మ తల్లికి ఎంపీడీవో పూజలు



**సింగరేణి, అక్టోబర్ 10 (నిఘా న్యూస్):** సింగరేణి ఎంపీడీవో సురేందర్, ఎమ్మార్వో సంపత్ బుధవారం కోట మైసమ్మ తల్లి అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. ఆలయ ఏవో వేణుగోపాల చారి అధికారిని శాలువాతో సత్కరించారు. అనంతరం జాతర మహోత్సవంలో పారిశుధ్య పనులపై సమీక్షించారు. గ్రామపంచాయతీ ట్రాక్టర్ల ద్వారా మంచినీటి సరఫరా, బ్లీచింగ్ ఏర్పాట్లు, పారిశుద్ధ్య పనులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు జరుగుతున్నట్లు తెలిపారు.

# వరిలో సమగ్ర సస్యరక్షణకు శాస్త్రవేత్తల సూచనలు

**కోరుకొండ, అక్టోబర్ 9 (నిఘా న్యూస్):** ప్రస్తుత తరుణంలో సార్వా వరి పంటకు ముఖ్యంగా పి.ఎల్.ఏ-1100, పిఆర్ 126, సంపద స్వర్ణ వంటి రకాలలో ఎండాకు తెగులు సోకిందని, అధిక నత్రజని వినియోగం, పోటాస్ ఎరువు వాడకపోవడం, సాగునీరు వర్షపు నీటి ద్వారాను తెగులు ఉధృతి కొంతమేర గమనించామని, తగిన యాజమాన్యం పద్ధతులు పాటించి, బ్యాక్టీరియా ఎండు తెగులును నివారించుకోవాలని, కోరుకొండ ఏ డి ఏ బి కె మల్లిఖార్జున రావు రైతులకు తెలిపారు. బుధవారం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో చీడపీడలపై జరిగిన శిక్షణ కార్యక్రమంలో రైతులకు శాస్త్రవేత్తలు, అధికారులు సూచనలు చేశారు. జిల్లా ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ చల్లా వెంకట నరసింహారావు మాట్లాడుతూ 'బ్యాక్టీరియా ఎండాకు తెగులు' వరిలో కొన్ని రకాలలో గమనించామని, దీని నివారణకు, నత్రజని ఎరువులు వేయడం ఆపివేసి, మ్యూరేట్ ఆఫ్ పొటాష్ ఎకరాకు 20 కిలోలు చల్లుకోవాలన్నారు. నీటిని తీసివేసి, పొలం ఆరబెట్టి, తదుపరి నీరు ఇవ్వడం చేయాలన్నారు. ఉధృతి



ఎక్కువగా ఉంటే, తీవ్రతను తగ్గించడానికి ప్లాంటోమైసిన్ 1.0 గ్రాము మరియు కాపర్ హైడ్రాక్సైడ్ 2.0 గ్రాములు ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. అవసరం బట్టి 7-10 రోజులలో మరో పర్యాయం పైమందు పిచికారి చేయాలన్నారు. ప్రస్తుత వాతావరణంకు, దోమ వచ్చే అవకాశం ఉన్నందున, పురుగు కనిపించిన మీదట పంట క్రింది భాగం తడిచేటట్లు, ఎసిఫేట్ 1.5 గ్రాములు లేదా ట్రైఫ్లూమిజోపిరమ్ (పెక్సలాన్ )0.48 మి.లీ. ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. డాక్టర్ ఎం.శ్రీనివాస్ మాట్లాడుతూ, రైతులు సమగ్ర పోషక యాజమాన్యం పాటించాలన్నారు. వచ్చే దాళ్వాకు అధిక దిగుబడినిచ్చే రకాలను ఎంపిక చేసుకోవాలన్నారు. ఏ డి ఏ మల్లికార్జునరావు మాట్లాడుతూ నేల పరీక్ష ఆధారిత పోషక యాజమాన్యం పాటించాలన్నారు. జిల్లా వనరుల కేంద్రం ఏ డి ఏ జయరామలక్ష్మి జిల్లాలో చేస్తున్న వివిధ శిక్షణ కార్యక్రమాల వివరాలు తెలిపారు. స్థానిక వ్యవసాయ అధికారి గౌరీదేవి ప్రభుత్వ పథకాలను రైతులకు తెలిపారు. ఈ సమావేశంలో డాక్టర్ చల్లా వెంకట నరసింహారావుతో పాటు, ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ మానుకొండ శ్రీనివాస్, ఏ డి ఏ మల్లికార్జున రావు, డి ఆర్ సి ఏ డి ఏ ఎస్ జయరామ లక్ష్మి, వ్యవసాయ అధికారి గౌరీదేవి, విఏఏ లు, అభ్యుదయ రైతులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం క్షేత్ర సందర్శనలో పాల్గొన్నారు.

# రామకృష్ణారెడ్డిని అభినందించిన బీజేపీ నేతలు

**బాలాపూర్, అక్టోబర్ 9 (నిఘా న్యూస్):** బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీజేవైఎం అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి తనను హైదారాబాద్ టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సభ్యులుగా నియమించిన సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, బిజెపి మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ ని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన రామకృష్ణారెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి, రాష్ట్ర ఓబిసి మోర్చా నాయకులు కార్పొరేషన్ బిజెపి సభ్యత్వ నమోదు ఇంచార్జ్, బడంగ్పేట్ మాజీ సర్పంచ్ నడికుడ యాదగిరి, కార్పొరేటర్ బంగారు అనిత మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో సహకార బ్యాంక్ డైరెక్టర్ తోట ప్రతాపరెడ్డి, మంత్రి మహేష్, నిమ్మల రవికాంత్ గౌడ్, యాతం వెంకటేష్, గూడూరు శేఖర్ రెడ్డి, తోట ఆరేందర్ రెడ్డి, గడ్డం శ్రీకాంత్ రెడ్డి,



మోతకాని యాదగిరి, కె.అరవింద్, ప్రవీణ్ గౌడ్, పవన్ మధు తేజ శివ మహేందర్, బిజెపి బిజెవైఎం నాయకులు పాల్గొన్నారు.

# పద్మశాలి ప్రతిభా పురస్కారం అందుకున్న హారిణి

**సిరిసిల్ల, అక్టోబర్ 9 (నిఘా న్యూస్):** పద్మశాలి సేవా సంఘం రామగుండం కార్పొరేషన్ ఆద్వర్యంలో పద్మశాలి విద్యార్థినీ, విద్యార్థులను ప్రోత్సహించాలనే లక్ష్యంతో పదవ తరగతి, ఇంటర్, ఎం.సెట్ మొదలగు పరీక్షలలో ఉత్తమ మార్కులు పొందిన విద్యార్థినీ, విద్యార్థులను సత్కరిస్తూ ప్రశంసా పత్రంతో పాటు మేమోంటో అందించారు. అందులో రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన వెల్దండి హరిణి ఇంటర్ ఫలితాల్లో 472 మార్కులతో ఉత్తమ ప్రతిభ కనబరిచి నందున పద్మశాలి ప్రతిభా



పురస్కారం అందించిన రామగుండం ఏరియా పద్మశాలి సేవా సంఘం. ఉత్తమ ప్రతిభా పురస్కారం అందుకున్న వెల్దండి హరిణి మాట్లాడుతూ పద్మశాలి సేవా సంఘం ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థినీ, విద్యార్థులను గుర్తించి వారికి ప్రోత్సాహం ఇవ్వడం చాలా సంతోషించ తగ్గ విషయం అని తెలిపారు. రానున్న రోజుల్లో ఇలాగే పద్మశాలి యువతీ, యువకులకు ఇలాంటి ప్రోత్సాహం అందించి పద్మశాలి విద్యార్థినీ విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు చిప్ప రాజేశం, పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి ఆడెపు శంకర్, పద్మశాలి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్టల లక్ష్మీనర్సయ్య, పద్మశాలి సంఘం కోశాధికారి కొండా సంపత్ తో పాటు పద్మశాలి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మార్కెట్ లో నిండుకున్న డ్రైనేజీలు

- నల్లాలలో కలుషిత నీటి సరఫరా
- జలమండలి మేనేజర్ రోహిత్ ఆధ్వర్యంలో మరమ్మతులు

**నల్లకుంట, అక్టోబర్ 8 (నిఘా న్యూస్):** నల్లకుంట డివిజన్ లోని గోల్నాక మెయిన్ రోడ్డు, మార్కెట్ ఏరియాలో డ్రైనేజీలు పూర్తిగా నిండుకున్నాయి. ఈ ప్రాంతంలో జరుగుతున్న ఫ్లైఓవర్ నిర్మాణ పనుల కారణంగా డ్రైనేజీ పైప్ లైన్లు పూర్తిగా ధ్వంసమై మురుగు సమస్య తీవ్రమైంది. ప్రధాన డ్రైనేజీ లైన్ పూర్తిగా నిండు కోవడంతో బస్తీలలోని మురుగు వెళ్లేందుకు వీలు లేకపోయింది. దీంతో మంచినీటి పైప్ లైన్ లలో మురుగు కలుస్తూ గత కొద్దిరోజులుగా నల్లాలలో కలుషిత నీరు



సరఫరా అవుతూ ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ప్రజల ఫిర్యాదు మేరకు గోల్నాక సెక్షన్ మేనేజర్ రోహిత్ ఆధ్వర్యంలో బుధవారం సిబ్బంది మురుగు సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా ఫ్లైఓవర్ నిర్మాణ పనుల కారణంగా భూమిలో కూరుకు పోయిన మ్యాన్ హోల్ ల వద్ద సిబ్బంది మట్టిని తొలగించి ఎయిర్ టెక్ మిషన్ తో మరమ్మతు పనులను చేపట్టారు. అయితే ఓ ఇంటి యజమాని తన ఇంటి ముందు మ్యాన్ హోల్ల కోసం గోతులు తీస్తున్న సిబ్బందిని అడ్డుకున్నాడు. దీంతో పనులకు కొద్దిసేపు ఆటంకం కలిగింది. పనులు జరక్కుండా అడ్డుకున్న ఇంటి యజమానికి బిజెపి నేత మద్దతుగా నిలిచినట్లు తెలిసింది. ప్రజల ఇబ్బందిని తొలగించేందుకు సహకరించాల్సిన సదరు నేత వ్యవహరించిన తీరు విమర్శలకు దారి తీసింది.

# వికలాంగులకు వీల్ చైర్స్ అందించిన జిల్లా ఎస్పీ

**ఏటూరునాగారం, అక్టోబర్ 9 (నిఘా న్యూస్):** ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలో గత ఐదు రోజులుగా పర్యావరణ పరిరక్షణ అవగాహనపై నిర్వహిస్తున్న హోప్ ప్రీమియం లీగ్ క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా బుధవారం ములుగు జిల్లా పోలీస్ వర్సెస్ ములుగు జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఛారిటీ మ్యాచ్ నిర్వహించడం జరిగింది. ఇందులో జిల్లా పోలీస్ విజయం సాధించారు. కాగా జిల్లా పోలీస్ తరుపున ముగ్గురు వికలాంగులకు వీల్ చైర్స్ ను ఎస్పి.డాక్టర్ శబరీష్ పంపిణి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలభారిన పడకుండా ఉండడానికి క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని,హోప్ సంస్థ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో సంతోషకరమని, భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు చేపట్టి నిర్వహించాలని కోరారు. అనంతరం జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు ధనసరి సూర్య హోప్ స్వచ్ఛంద సంస్థకు 20 వేల రూపాయలు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్



అధికారులు, హోప్ స్వచ్ఛంధ సంస్థ సభ్యులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, యువకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# హిందూ ఐక్య ఫౌండేషన్.. కూచిపూడి భరత నాట్య ప్రదర్శన

శేరిలింగంపల్లి అక్టోబర్ 9 (నిఘా న్యూస్) కొండాపూర్ డివిజన్ న్యూ హఫీస్ పేట్ ప్రేమనగర్ బి బ్లాక్ కన్నారావు బస్తి పోచమ్మ గుడి ఆవరణంలో దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా హిందూ ఐక్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో కూచిపూడి భరతనాట్య ప్రదర్శన వ్యవస్థాపకులు సనాతని చంద్రశేఖర్, రంగన్న, రామ్ రెడ్డి సహకారంతో నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిథిగా గోల్డ్ మాన్ హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ పాల్గొని చిన్నారుల నాట్యం ప్రదర్శనలు చూసి వారిని




అభినందించడం జరిగింది. పిల్లలకు చదువుతోపాటు స్పోర్ట్స్ కూచిపూడి భరతనాట్యాలు ఇలాంటివి తల్లిదండ్రులు నేర్పించాలని వారిలో ఉన్న కళను గుర్తించే విధంగా తల్లిదండ్రులు నడుచుకోవాలని చిన్నపిల్లలతో పాటు ప్రతి ఒక్కరు మంచి డాన్స్ కార్యక్రమాలు చేశారని కొండ విజయ్ కొనియాడారు. మెమొంటోలు ఇచ్చి అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గాదేవీకి పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే



**మౌలాలి, అక్టోబర్ 9 (నిఘా న్యూస్):** మీర్ పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ పరిధిలోని ఇందిరానగర్ రాజరాజేశ్వరి ఫంక్షన్ హాల్ పక్కన భగత్ సింగ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవిని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సందర్శించి కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డితో కలిసి పూజలు నిర్వహించారు. అనంతరం వారు అన్నదానం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పజ్జూరి పావని మణిపాల్ రెడ్డి, వంజరి ప్రవీణ్, కుమారస్వామి, అన్నదాత రాహుల్ ఠాకూర్, గుమ్మడి జంపాల్ రెడ్డి, సునీల్, చింటు, శ్రీనాథ్, మహేష్, బంటి, షరీఫ్ , నిశాంత్, విశ్వనాథ్, సంపత్, పప్పా, నాయకులు నవీన్ గౌడ్, పూస రమేష్, కుమార్, నిసార్ అహ్మద్ గోరి, దండెం నరేందర్, యూత్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులకు పిఎం స్వనిధి రుణాలు మంజూరు చేయండి

### తిరుపతి మున్సిపల్ కమిషనర్ ఎన్.మౌర్య




**తిరుపతి, అక్టోబర్ 9 (నిఘా న్యూస్):** వీధి విక్రయ దారులకు పీఎం స్వనిధి పథకంలో అందించే రుణాలను అర్హులైన వారికి త్వరితగతిన అందించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం నగరపాలక సంస్థ కార్యాలయంలో టౌన్ లెవల్ బ్యాంకర్లతో కమిషనర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఏ ఏ బ్యాంకుల నుండి ఎంత మందికి రుణాలు మంజూరు చేశారు.ఎందుకు ఆలస్యం అవుతున్నాయనే అంశాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అన్ని బ్యాంకుల వారికి నిర్దేశించిన లక్ష్యాల మేరకు రుణాలు మంజూరు చేయాలని అన్నారు. అర్హులైన వారిని అందరినీ గుర్తించాలని మెప్మా అధికారులను ఆదేశించారు. పెండింగ్ ఉన్న డాక్యుమెంట్స్ అన్ని వారంలోపు పూర్తి చేసి బ్యాంకర్లకు అందజేయాలని అన్నారు. ఈ సమావేశంలో మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ రాధమ్మ, ఎల్.డి.ఎం.విశ్వనాథ రెడ్డి, టి.ఈ లు కృష్ణవేణి, ప్రమీల, సి.ఎం.ఎం. శ్రీరాములు,వివిధ బ్యాంకుల ప్రతినిధులు, మెప్మా సిబ్బంది ఉన్నారు.

## కమిషనర్ ను కలిసిన నూతన ఎస్ఈ శ్యాంసుందర్



**తిరుపతి, అక్టోబర్ 9 (నిఘా న్యూస్):** తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్యను నూతన సూపరింటెండెంట్ ఇంజనీర్ గా నియమితులైన శ్యాంసుందర్ బుధవారం సాయంత్రం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎస్ఈగా పనిచేస్తున్న మోహన్ బదిలీపై నెల్లూరు పబ్లిక్ హెల్త్ ఎస్ఈగా వెళ్లారు.ఈ సందర్భంగా నూతన ఎస్. ఈ,శ్యాంసుందర్, బదిలీపై వెళుతున్న ఎస్.ఈ.మోహన్ ను మునిసిపల్ ఇంజినీర్లు తులసికుమార్, గోమతి,డి.ఈ.లు మహేష్, రాజు లలిత,వెంకట ప్రసాద్, రమణ మదుకుమార్, పలువురు ఉద్యోగులు, కాంట్రాక్టర్లు ఘనంగా సన్మానించారు.



నారాయణపేట జిల్లా నర్వ మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ముఖ్యఅతిథిగా హాజరై లబ్ధి దారులకు సీఎం సహాయ నిధి, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.ఇట్టి సమావేశానికి వివిధ శాఖల అధికారులు వ్యవసాయ అధికారి గణేశ్ రెడ్డి తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

*-నారాయణపేట అక్టోబర్ 9 (నిఘా న్యూస్):*



అంబర్ పేట నియోజకవర్గానికి చెందిన 102 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. డివిజన్ కార్పొరేటర్ లు విజయకుమార్ గౌడ్, పద్మా వెంకటరెడ్డి, అమృతలతో కలసి లబ్ధిదారులకు చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో వీరాభాయ్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ బిక్షపతి, అధికారులు పాల్గొన్నారు.

*–అంబర్ పేట్, అక్టోబర్ 9 (నిఘా న్యూస్):*

## కిక్ బాక్సింగ్ లో సంతోషికి బంగారు పతకం



**వరంగల్, అక్టోబర్ 9 (నిఘా న్యూస్):** వరంగల్ నగరంలో గల 42వ డివిజన్ లోని మరక సంతోషి రాష్ట్ర, జాతీయ స్థాయి కిక్ బాక్సింగ్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు రాష్ట్ర రాజధాని హైదరాబాదులో బుధవారం రాష్ట్ర సగర కుల సంఘ బాధ్యులు ఉప్పరి శేఖర్ సగర, చిన్నారి సంతోషిని బంగారు పథకం ప్రశంసా పత్రంతో సత్కరించి సన్మానించడం జరిగింది చిన్నారి సంతోషిని స్థానిక నాయకులు 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన, పూర్ణచందర్ కోల శ్రీనివాస్ భూక్య హరిలాల్ కందిక కొమ్మాలు, సంకురి రాజు పినగాని కరుణాకర్, గోడిశెల ప్రకాష్ గందేపల్లి విద్యాసాగర్ మారగోని వెంకటేశ్వర్లు పెద్దపల్లి తిరుపతి చిరంజీవి ఫిజికల్ డైరెక్టర్ మల్లేష్ తదితరులు చిన్నారిని స్థానికులు బక్కి రంజిత్ ఆరే కార్తిక్ తాళ్ల పెల్లి అర్జున్ దామెరకొండ కరుణాకర్ జినుక రమేష్ తదితరులు ప్రశంసించారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



**తూప్రాన్, అక్టోబర్ 9 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ తహసీల్దార్ మండల కార్యాలయం వద్ద కల్యాణ లక్ష్మీ, షాధి ముబారక్ 74 చెక్కుల పంపిణీ చేసిన తూప్రాన్ ఇంచార్జి తహసీల్దార్ ప్రభు దాస్. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జ్యోతి మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న కల్యాణలక్ష్మీ షాధి ముబారక్ చెక్కులను స్థానిక ఎమ్మెల్యే రాకపోవడంతో ఆగిపోయాయి. అని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నర్సారెడ్డి చొరవతో చెక్కుల పంపిణీ జరుగుతుందని ఆమె అన్నారు. వైస్ చైర్మన్ శ్రీనివాస్, కౌన్సలర్లు భగవాన్ రెడ్డి, రాజు, రవీందర్ రెడ్డి, నాయకులు నర్సోజి, రవీందర్ రవీందర్ గుప్తా, రఘుపతి మట్టేలా అంజినేయులు, గౌతమ్ గౌడ్, సిద్దిరాములుగౌడ్, వెంకట్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



గుండ్ల పోచంపల్లి పురపాలక సంఘం పరిధిలోని నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ములా నక్షత్రం సందర్భముగా అమ్మవారికి స్థానిక కౌన్సిలర్ దొడ్ల మల్లికార్జున్ ముదిరాజ్, జిల్లా అధ్యక్షులు పి.విక్రమ్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమములో మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, ఆశోక్, శ్రీధర్,గణేష్, పవన్ రెడ్డి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

*–మేడ్చల్, అక్టోబర్ 9 (నిఘా న్యూస్):*

## జాతీయ ఆదివాసి పాస్టర్స్ కార్యదర్శిగా శ్యాంబాబు



**దమ్మపేట, అక్టోబర్ 9 (నిఘా న్యూస్):** జాతీయ ఆదివాసి పాస్టర్స్ ఐక్యవేదిక ఆధ్వర్యంలో భద్రాచలంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఆదివాసి పాస్టర్స్ ఐక్యవేదిక రాష్ట్ర కార్యవర్గ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీలో దమ్మపేట మండల కేంద్రానికి చెందిన పాస్టర్ కే.శ్యాంబాబు రాష్ట్ర ఆదివాసి పాస్టర్స్ ఐక్యవేదిక సెక్రటరీగా ఎన్నుకోబడ్డారు. ఈ సందర్భంగా శ్యాంబాబు మాట్లాడుతూ తనని నమ్మి కార్యదర్శిగా నియమించిన జాతీయ కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.అలానే తనపై ఉంచిన నమ్మకం వృదాకానీయ్యనని, రాష్ట్ర పాస్టర్ల రక్షణకు,అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు శక్తివంచన లేకుండా కృషిచేస్తానని పాస్టర్ కే శ్యాంబాబు తెలిపారు.

### బిసిలకు రాజ్యాధికారమే లక్ష్యం...

# శక్తి మిషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కర్తాల శ్రీనివాస్

**వలిగొండ, అక్టోబర్ 9 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణం లోని ఆర్ అండ్ బి అతిధి గృహంలో బుధవారం ఏర్పాటు చేసిన బిసి రాజ్యాధికారం ఒక సమాలోచన సమావేశంలో పాల్గొన్న వివిధ వర్గాలకు చెందిన వక్తలు"బి సిలకు రాజ్యాధికారమే లక్ష్యం"అనే ఏక వాక్య తీర్మాణాన్ని చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా రైతు సమన్వయ పూర్వ అధ్యక్షులు కొలుపుల అమరేందర్ మాట్లాడుతూ బిసి లు ఆర్థికంగా ఎదగాలన్నారు. చదువునే ఆయుధంగా మార్చుకొని పరిపాలకులుగా మారాలన్నారు. ప్రతి ఒక్కరు తమ చుట్టూ ఉన్న వారికి చదవడం లో సహాయం చేయాలన్నారు.పండుగలు,వేడుకలను ఆర్భాటంగా చెయ్యడం మాని అట్టి మొత్తాలను పొదుపుగా మార్చుకోవాలని సూచించారు.జూనియర్ కళాశాల యాజమాన్య సంఘము రాష్ట్ర నాయకులు సింగనబోయిన మల్లేశం మాట్లాడుతూ బి సి రాజ్యాధికారం సాధించాలంటే బి సి కులాల్లో వున్న ఇగో పోవాలన్నారు. కేవలం ఓటు బ్యాంకులుగా కాక పరిపాలకులుగా మారాలని సూచించారు.జిల్లా విజిలెన్సు, మానిటరింగ్ కమిటీ సభ్యుడు సురుపంగ శివలింగం




మాట్లాడుతూ ఉత్తర ప్రదేశ్ లో బహుజన రాజ్యాధికారాన్ని సాధించిన మాన్యశ్రీ కాన్షిరాం వర్ధంతి రోజున ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చెయ్యడం హర్షనియ్యమన్నారు.బి సి రాజ్యాధికారానికి ఎస్ సి, ఎస్ టి ల సహకారం చాలా అవసరమని తెలియజేశారు.లంబాడా హక్కుల పోరాట సమితి నాయకులు రాజునాయక్ మాట్లాడుతూ జనాభా ప్రాతిపదికన చూసుకున్నా బి సి లకు రాజ్యాధికారం తప్పనిసరి అని తెలిపినారు.బిసి విద్యార్థి విభాగం నాయకులు పల్లగొర్ల రాందేవ్ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన నాటి నుండి ఇప్పటివరకు ఈ దేశంలో నిరాదరణకు గురిఅయినది బి సి వర్గాలన్నారు.జనాభా అనుగుణంగా రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు.భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం మాట్లాడుతూ రాజ్యాధికారం కోసం ఆవేశంతో కాకుండా ఆలోచన తో ముందుకెళ్లాలని సూచించారు.మహాత్మాగాంధీ యూనివర్సిటీ ప్రయివేట్ డిగ్రీ కళాశాల యాజమాన్య సంఘం కోశాధికారి దరిపల్లి ప్రవీణ్ మాట్లాడుతూ ఈ సమరోత్సాహం ఇలాగే కొనసాగాలన్నారు. విశ్వబ్రాహ్మణ ఐక్య సంఘము నాయకులు దేవరకొండ నర్సింహాచారి మాట్లాడుతూ బిసి అన్ని కులాల నాయకులు ఒక తాటిమీదికి వచ్చిన రోజు రాజ్యాధికారం సొంతం అవుతదని అన్నారు. నవభారత్ డిగ్రీ, పి జి కళాశాల ప్రిన్సిపాల్ చిక్క ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ బి సి రాజ్యాధికారం ఎంతో దూరం లేదని,గ్రామ గ్రామాన అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు.ఈ కార్యక్రమం లో భాస్కర్,రాజేష్, రణధీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 15 మందితో ఉన్న ఆటో బోల్తా

### ఇద్దరికీ తీవ్ర గాయాలు, ఆసుపత్రికి తరలింపు

**పెబ్బేరు, అక్టోబర్ 9 (నిఘా న్యూస్):** పెబ్బేరు మండలం రంగాపురం గ్రామ సమీపంలో ట్రాలీ ఆటో అదుపు తప్పి బుదవారం సాయంత్రం బోల్తా పడిన సంఘటనలో 15 మంది ఆటోలో వస్తుండగా ఇద్దరికీ తీవ్ర గాయాలు కాగా మిగతా వారికి స్వల్ప గాయాలయ్యాయి. ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం జోగులాంబ గద్వాల జిల్లా చెనుగొనిపల్లి గ్రామానికి చెందిన 15మంది, వనపర్తి జిల్లా కిల్లాగాన్పూర్ మండలం ఉప్పరపల్లి గ్రామంలో పెళ్లి సంబందానికి వెళ్లి ఖాయం చేసుకొని వస్తుండగా తిరుగు ప్రయాణంలో ఇంటికి వస్తున్న క్రమంలో ఆటో రంగాపురం గ్రామ సమీపంలోని జాతీయ రహదారిపై అదుపుతప్పి బోల్తా పడిందన్నారు. ఆటోలో 15 మంది ఉన్నారని వారిలో ఇద్దరికి గాయాలు కాగా మిగతా వారికి స్వల్ప గాయాలయ్యాయని తెలిపారు. అదే రహదారిపై వివిధ వాహనాలలో బాటసారుల సాయంతో



గాయపడ్డవారిని గద్వాల ప్రభుత్వ ఆసుపత్రికి నేషనల్ హైవే అంబులెన్స్ లో తరలించేలా సహాయ సహకారాలు తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుగుతున్నట్లు ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి తెలిపారు.

# బతుకమ్మ వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

**ములుగు, అక్టోబర్ 9 (నిఘా న్యూస్):** బతుకమ్మ వేడుకల ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని తోపుకుంట చెరువు వద్ద గురువారం నిర్వహించనున్న సద్దుల బతుకమ్మ వేడుకల ఏర్పాట్లను బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ వేడుకలు సాంప్రదాయ బద్దంగా నిర్వహించుకొని వచ్చే మహిళలకు అన్ని ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అంతేకాకుండా జిల్లాలోని ప్రజలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని బతుకమ్మ పండగ సంబరాలను ఇంటిల్లి పాతి ఆటపాటలతో, ఎటువంటి ఆటంకాలు లేకుండా నిర్వహించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ



సంపత్ రావు, ఎంపిఓ.రహీం, తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ చేగువేరా వర్ధంతి వేడుకలు




**అబ్దుల్లాపూర్ మెట్, అక్టోబర్ 9 (నిఘా న్యూస్):** విప్లవ వీరుడు కామ్రేడ్ చేగువేరా 57వ వర్ధంతి సందర్భంగా బుధవారం అబ్దుల్లాపూర్ మెట్ మండలం, రావినారాయణ రెడ్డి కాలనీ ఫేస్–3 భూ పోరాట కేంద్రంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల యాదిరెడ్డి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేగువేరా ఈ పేరు వింటే చాలు ప్రపంచంలో చాలామందికి రక్తం గర్వంతో ఉప్పొంగుతుంది ఆయన పేరు వింటేనే యువకుల్లో తెలియని వైబ్రేషన్ మొదలవుతుందని ఆయన ఆలోచనలు , ఆశయాలు ఎంతోమంది యువతకు స్ఫూర్తిదాయకం అని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా విప్లవకారుడనగానే చేగువేరా పేరే అందరికీ గుర్తుకొస్తుందని ఆయన పేరే ఓ ఆశాజ్యోతి ఆయన చేసిన పోరాటం నేటికి చాలా మందికి ఆదర్శమని తమ పోరాటానికి స్ఫూర్తి ఆయనేనని వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్ , ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు మధు, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు, అబ్దుల్లాపూర్ మండలం అధ్యక్షులు భూక్యా వినోద్ నాయక్, ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు సంజీవ సిపిఐ మండల నాయకులు కేతరాజు నరసింహా, నారాయణరెడ్డి, నిరంజన్, గణేష్, వీరేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రుల అప్ గ్రేడేషన్.. సమాచారాన్ని సభ్యులకు తెలపాలి

### జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశం

**శ్రీకాకుళం, అక్టోబర్ 9 (నిఘా న్యూస్):** ఆసుపత్రులకు సంబంధించి అప్ గ్రేడేషన్ ప్రతిపాదనలు పంపినట్లు సంబంబంధిత సభ్యులకు తెలపాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ వైద్యాధికారులను ఆదేశించారు. ఆగస్టు 28వ తేదీన నిర్వహించిన జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశంలో ప్రజా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఆయన గురువారం సంబంధిత అధికారులతో ఆయన సమీక్షించారు. వైద్య ఆరోగ్య శాఖ ద్వారా ఇచ్చే పెన్షన్లు పై సమీక్షించారు. జిల్లాలో ఆమదాలవలస, పాతపట్నం, టెక్కలి, ఎచ్చెర్ల నియోజకవర్గాల్లో ఆసుపత్రులు అప్ గ్రేడేషన్ పై అడుగగా



ప్రతిపాదనలు పంపడమైనదని డిఎంహెచ్ఓ చెప్పగా సంబంధిత శాసన సభ్యులకు సమాచారం తెలియజేస్తే ఫాలో అప్ చేస్తారని కలెక్టర్ ఆదేశించారు. డయాలసిస్ యూనిట్ ఏర్పాటు, అదనపు పడకల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపినట్లు డిసిహెచ్ఎస్ చెప్పారు. వ్యవసాయ శాఖపై ఎరువులు పంపిణీ, ఎంత ఎరువులు అవసర ఉందని కలెక్టర్ అడుగగా 13 వేల మెట్రిక్ టన్నుల అవసరం ఉందని వ్యవసాయ అధికారులు తెలిపారు. రబి ఎప్పుడు మొదలవుతుందని కలెక్టర్ అడుగగా నవంబర్ 15 నుండి ప్రారంభమవుతుందని వ్యవసాయ శాఖ అధికారులు చెప్పారు. ఎరువులు రైతు సేవా కేంద్రాలు, డిసిఎంఎస్, తదితర వాటిలో ఇస్తున్నట్లు చెప్పారు. జలవనరుల శాఖలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలను కలెక్టర్ కు జలవనరుల శాఖ ఎస్ఈ వివరించారు. భామిని మండలంలో నష్ట పరిహారం కోసం ప్రతిపాదనలు ఉన్నతాధికారులకు పంపినట్లు డిటి చెప్పారు. పంచాయతీ రాజ్ ఎస్ఈ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలు, బల్క్ మిల్క్ సెంటర్లు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నట్లు తెలిపారు. తులగాం ఆర్ ఆర్ కాలనిని ఉపాధి హామీ నియమాలు ప్రకారం గుర్తించాలని డ్వామా పీడీ సుధాకర్ ను ఆదేశించారు. ఉపాధి హామీ పనులకు సంబంధించి సభ్యులు అడిగిన ప్రశ్నలపై సమీక్షించారు. గిరిజన గ్రామాల్లో మేన్ దేస్ పెంచేందుకు చర్యలు తీసుకోవాలని డ్వామా పీడీ సుధాకర్ ను ఆదేశించారు. గృహ నిర్మాణాలపై స్వయంగా వెళ్లి పరిశీలించాలని చెప్పారు విద్య, మైనర్ ఇరిగేషన్ లపై సంబంధిత అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఆ సమావేశంలో జిల్లా పరిషత్ సి.ఇ.ఓ ఎల్.ఎన్.వి.శ్రీధర్ రాజ, డ్వామా పిడి బి.సుధాకర్, హౌసింగ్ ఇన్ చార్జ్ పీడీ జి.నగేష్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి.మీనాక్షి, జలవనరుల శాఖ ఈఈలు రామచంద్రరావు, స్వర్ణ కుమార్, డిఈలు, ఎఈలు, తదితరులు పాల్గొన్నారు.

## కాటమయ్య రక్షణ కిట్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**అశ్వారావుపేట, అక్టోబర్ 9 (నిఘా న్యూస్):** అశ్వారావుపేట మండల ఆబ్కారి శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గౌడన్నల శ్రేయస్సు కోసం వారు తాటిచెట్లు ఎక్కే క్రమంలో ప్రమాదాల బారిన పడకుండా కాపాడటం కోసం అశ్వరావుపేట మండలానికి చెందిన గీత కార్మికులకు ప్రభుత్వం ద్వారా మంజూరైన కాటమయ్య రక్షణ కిట్లను బుధవారం ఎమ్మెల్యే ఆదినారాయణ పంపిణీ చేశారు. గీత కార్మికులు తాటి చెట్లను ఎక్కే క్రమంలో ఎటువంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా ప్రభుత్వం కాటమయ్య రక్షణ కిట్లను అందించడం జరిగిందని చెప్పారు. ఈ కాటమయ్య కిట్లను గీత కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, ఆబ్కారీ శాఖ అధికారులు, రెండు మండలాల లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యామ్నాయ రహదారి కోసం ఎమ్మెల్యేకు వినతి



**సికింద్రాబాద్, అక్టోబర్ 9 (నిఘా న్యూస్):** కంటోన్మెంట్ నియోజక వర్గం ఒకటవ వార్డు పెన్షన్ లైన్ పరిధి జామియా మసీద్, ఫైజాన్ హై స్కూల్ కోసం ప్రత్యామ్నాయ రహదారిని అందుబాటులోకి తేవాలని కోరుతూ స్థానిక ముస్లీమ్ పెద్దలు కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీగణేష్ కలిసి వినతి పత్రం ఇచ్చారు. అందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే బ్రిగెడర్ తో మాట్లాడి సమస్యను త్వరగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు రెహమాన్ షరీఫ్, అతఉల్లా షరీఫ్, కాంగ్రెస్ నాయకులు జంపన ప్రతాప్, అష్రఫ్, బలవంత రెడ్డి, సిరాజ్, సదానంద్ తదితరులు పాల్గొన్నారు.

### కింగ్ కోటి ఆసుపత్రిలో నవరాత్రి ఉత్సవాలు

**హైదరాబాద్, అక్టోబర్ 9 (నిఘా న్యూస్):** హైదరాబాద్ జిల్లా కింగ్ కోటి ప్రభుత్వ ఆసుపత్రిలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రాజేంద్రనాథ్, ఆర్ఎంఓ డాక్టర్ సాధన ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భక్తి శ్రద్ధలతో దేవి మాతను స్థాపించి, దేవి మాతకు ప్రత్యేక పూజా




కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవి మాత దీవెనలు ప్రజలందరిపై ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి డాక్టర్లు, నర్సింగ్ సిబ్బంది, ఫార్మసీ సిబ్బంది, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## బోయినపల్లి ముస్లీమ్ బోర్డు నూతన కార్యవర్గం

### అభినందించిన ఎమ్మెల్యే శ్రీగణేష్

**సికింద్రాబాద్, అక్టోబర్ 9 (నిఘా న్యూస్):** కంటోన్మెంట్ నియోజక వర్గం బోయిన్ పల్లి ముస్లీమ్ బోర్డు నూతన కార్య వర్గాన్ని ఎమ్మెల్యే శ్రీగణేష్ అభినందించారు. అధ్యక్షులు రెహమాన్ షరీఫ్, ఉపాధ్యక్షులు అతఉల్లా షరీఫ్ లకు అయన శాలువాలు కప్పి శుభాకాంక్షలు



చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిందని అవి ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి అన్నారు. నియోజకవర్గ ప్రజలకు ఎటువంటి ఇబ్బందుకు ఉన్నా సమస్యను తన దృష్టికి తేవాలని వాటి పరిష్కారం కోసం తాను కృషి చేస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో జంపన ప్రతాప్, అష్రఫ్, సదానంద్, బల్వంత్ రెడ్డి, బాలరాజు యాదవ్, సిరాజ్ తదితరులు ఉన్నారు.

# పామయిల్ సాగు కోసం.. అదనపు విద్యుత్ ఉత్పత్తి కేంద్రం ప్రారంభం

## ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే జారే

**అశ్వారావుపేట, అక్టోబర్ 9 (నిఘా న్యూస్):** పామాయిల్ సాగులో అధిక దిగుబడుల కోసం నిర్వహిస్తున్న అవగాహన సదస్సును రైతులందరూ వినియోగించుకోవాలని అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. అశ్వారావుపేట మండలం నారంవారిగూడెం సమీపంలో పామాయిల్ ఫ్యాక్టరీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రసంగించారు. ఈ నెల 12వ తేదీన 2.5 మెగావాట్ల నూతన విద్యుత్ ఉత్పత్తి కేంద్రం ప్రారంభోత్సవం జరుగుతుందని తెలిపారు. పామాయిల్ పంట సాగు విధానాలపై అవగాహన సదస్సు నిర్వహించటం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొంటారని తెలిపారు. అలాగే



పామాయిల్ సాగు విస్తీర్ణం పెరుగుతున్నందున ప్రస్తుతం ఉన్న ఫ్యాక్టరీ తో పాటు మరొక ఫ్యాక్టరీ అదనంగా నిర్మిస్తున్నామని ఈ రెండు ఫ్యాక్టరీలకు అవసరమయ్యే విద్యుత్తును స్వతహాగా సమకూర్చుకునేందుకు 32 కోట్ల వ్యయంతో పామాయిల్ ఫ్యాక్టరీ వ్యర్థాలతో అవసరమయ్యే విద్యుత్ ఉత్పత్తి చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే నిపుణుల బృందంతో పామాయిల్ సాగులో అధిక దిగుబడులు సాధించడానికి తెగుళ్లను అరికట్టటానికి తీసుకోవలసిన మెలకువలు తదితర అంశాలను వివరించడానికి అవగాహన సదస్సు అదే రోజు నిర్వహిస్తున్నామని అధికారులు విలువైన సమాచారాన్ని రైతులకు అందిస్తారని తప్పకుండా ఈ కార్యక్రమాన్ని పామాయిల్ సాగు రైతులందరూ హాజరై వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయిల్ఫెడ్ అధికారులు, పామాయిల్ రైతు సంఘం నాయకులు, కాంగ్రెస్ పార్టీ అశ్వారావుపేట దమ్మపేట మండలాల నాయకులు, పలువురు రైతులు, తదితరులు పాల్గొన్నారు.



బిఎంసి పరిధిలోని మాత నిమిషాంభిక దేవి ఆలయంలో దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఏడవ రోజు శ్రీ సరస్వతి దేవి అలంకరణలో ఉన్న అమ్మవారిని కార్పొరేటర్ పద్మారెడ్డి దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని, అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు అందరికీ ఉండాలని కోరారు.

*-బోడుప్పల్, అక్టోబర్ 9 (నిఘా న్యూస్):*

# బషీరాబాద్ లో 10 కోట్లతో ఆసుపత్రి భవనం

## టెండర్ల ప్రక్రియ పూర్తి, త్వరలో భూమి పూజ

## డి సి హెచ్ ఎస్ డాక్టర్ ప్రదీప్ కుమార్ వెల్లడి

**తాండూరు, అక్టోబర్ 9 (నిఘా న్యూస్):** బషీరాబాద్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సామాజిక ఆరోగ్య కేంద్రంగా రూపాంతరం చెందింది. కానీ సామాజిక ఆరోగ్య కేంద్రం స్థాయి భవన నిర్మాణం లేకపోవడంతో ఇబ్బందులు కలుగుతున్నాయని డి సి హెచ్ ఎస్ అధికారి డాక్టర్ ప్రదీప్ కుమార్ వెల్లడించారు. సామాజిక ఆరోగ్య కేంద్రం నూతన భవన నిర్మాణానికి రూ. 10 కోట్లతో టెండర్ ప్రక్రియ పూర్తయిందని, త్వరలో భూమి పూజ నిర్వహించి, నూతన భవన నిర్మాణం ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు. పర్యవేక్షణలో భాగంగా డి సి హెచ్ ఎస్ అధికారి డాక్టర్ ప్రదీప్ కుమార్ బషీరాబాద్ మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రానికి పర్యటించి, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రవీణ్ గౌడ్ తో ఆరోగ్య కేంద్రంలో కలియ తిరుగుతూ భర్తీ రోగుల చికిత్స విభాగం, ఫార్మసీ విభాగంతో పాటు, తదితర వైద్య విభాగాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలో ఆసుపత్రి అభివృద్ధికి నిధులు



మంజూరు అవుతాయని, తద్వారా వైద్య పరికరాలు సమకూర్చడం జరుగుతుందని వెల్లడించారు. డాక్టర్లు, వైద్య సిబ్బంది ఆసుపత్రికి వచ్చిన రోగులతో ఆప్యాయతతో పలకరించి, వారికి నాణ్యమైన వైద్య సేవలు అందించడానికి కృషి చేయాలని హిత బోధ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీధర్ గౌడ్, డాక్టర్ ఝాన్సీ, హెడ్ నర్స్ కృష్ణవేణి,ఫార్మసిస్ట్ జ్యోత్స్న, స్టాఫ్ నర్సులు, శారద, కేజీయ, వాణి ప్రసన్న, సునీత, ల్యాబ్ టెక్నీషియన్ పాండు, వైద్య సిబ్బంది ఉన్నారు.



తెలంగాణ శాసనమండలిలో పట్నం మహేందర్ రెడ్డి చీఫ్ విప్‌గా బాధ్యతలు తీసుకున్న సందర్భంగా బుధవారం ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి, వజ్రేష్ యాదవ్ ,భూపతి రెడ్డి తదితరులు పట్నం మహేందర్ రెడ్డిని కలిసి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

*-ఉప్పల్, అక్టోబర్ 9 (నిఘా న్యూస్):*

# వైభవంగా గోకవరం కనకదుర్గమ్మ ఉత్సవం

## తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ ను ఆహ్వానించిన రామసేన అధ్యక్షులు కంబాల



**గోకవరం, అక్టోబర్ 9 (నిఘా న్యూస్):** సిరులు కురిపించే చల్లని తల్లిగా, కోర్కెలు తీర్చే కల్పవల్లిగా ప్రసిద్ధిగాంచిన గోకవరం గ్రామంలోని దేవి చౌక్ వద్ద వెలసిన శ్రీ కనకదుర్గమ్మ వారి ఆలయం వద్ద ఎంతో అంగరంగ, వైభవంగా నిర్వహిస్తున్న దేవీ నవరాత్రి మహోత్సవాలకు హాజరయ్యి, ఉత్సవ రథం కార్యక్రమంలో పాల్గొనాలని, తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ పి. నరసింహ కిషోర్ ను, విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు ఆహ్వానించారు. ఈ సందర్భంగా రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ గోకవరం దేవి చౌక్ అమ్మవారు ఎంతో మహిమ గల వారని, ఈ ఏడాది అమ్మవారి ఉత్సవాలు రాష్ట్ర, దేశ వ్యాప్తంగా ప్రాచుర్యం పొందేలా ఎంతో వైభవంగా నిర్వహిస్తున్నామని, ఈ ఉత్సవ కార్యక్రమంలో కుటుంబ సమేతంగా పాల్గొనాలని కోరారు. స్పందించిన ఎస్పీ నరసింహ కిషోర్ ఉత్సవాలకు హాజరవుతానని అన్నారు. ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా నవరాత్రి ఉత్సవాలను ప్రతి ఒక్కరు ఆనందంగా జరుపుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, ఇనకోటి బాపన్న దొర, తామర్ల రాంబాబు, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాథరావు శర్మ. దేవి చౌక్ సేవకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# మర్రిపాడులో పొలం పిలుస్తుంది కార్యక్రమం




**మర్రిపాడు, అక్టోబర్ 9 (నిఘా న్యూస్):** మర్రిపాడు మండలంలోని చిన్నమాచనూరు రామానాయుడు పల్లి గ్రామాలలో బుధవారం నాడు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి ఎస్.రామ మోహన్ తెలియజేశారు. చిన్న మాచనూరు గ్రామంలో నిమ్మ పంటను రామానాయుడు పల్లి ఆర్ ఎస్కె పరిధిలోని రాంపల్లి గ్రామంలో సాగులో ఉన్న వరి పంటను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ ప్రాజెక్ట్ డైరెక్టర్ జి. శివ నారాయణ మాట్లాడుతూఆర్ ఎన్ ఆర్ -15048 వేసే రైతులు నవంబర్ రెండవ వారం తరువాత నారు పోసుకోవాలని సూచించారు. ఎక్కువ మంది రైతులు డ్రమ్ సీడర్ తో వరి పంటను వేసుకోవడానికి మొగ్గు చూపుతున్నారు. కావున శాస్త్రవేత్తల సిఫారసు మేరకు సమగ్ర కలుపు యాజమాన్య పద్ధతులను పాటించాలి అని తెలియజేసారు. పొదలకూరు వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్త డా.వి.సురేఖా దేవి మాట్లాడుతూ కిలో విత్తనానికి 8 గ్రా. సూడోమోనాస్ లేదా ఒక గ్రా ట్రైసైక్లోజోల్ కలిపి విత్తన శుద్ధి చేసి వేసుకోవాలని తెలిపారు. కాండం తొలుచు పురుగు నివారణకు 5 సెంట్ల నారు మడికి 800 గ్రా. కార్బోఫురాన్ గుళికలు వేసుకోవాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ గురు జయంతి, హార్టికల్చర్ ఆఫీసర్ రాజశేఖర్, ఏఈఓ వెంకటేశ్వర్లు, మునీంద్ర మార్కెటింగ్, విఏఏలు, వెటర్నరీ అసిస్టెంట్లు మరియు రైతులు పాల్గొన్నారు.

# పుడమి తల్లి సిగలో పూలవనం.. గంగమ్మ ఒడిలోకి గౌరమ్మ



## వైభవంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

**వేములవాడ, అక్టోబర్ 9 (నిఘా న్యూస్):** తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు మూలమైనటువంటి బతుకమ్మ పండుగను వేములవాడ పట్టణవాసులు చాలా ఘనంగా జరుపుకున్నారు వాడవాడలా విద్యుత్ దీపాల వెలుగులలో వివిధ జానపద పాటలతో ఏమేమి పువ్వపుడే గౌరమ్మ ఏమేమి కాయపుడే గౌరమ్మ తంగేడు పువ్వు అప్పుడు ఏ గౌరమ్మ తంగేడు కాయపుడే గౌరమ్మ రామ రామ ఉయ్యాలో రమణా శ్రీరామ ఉయ్యాలో ఉయ్యాలో ఉయ్యాలో ఉయ్యాలో అంటూ బతుకమ్మ పాటలతో కోలాటాలతో మహిళలంతా చాలా ఆనందంతో సద్దుల బతుకమ్మ వేడుకలు జరుపుకున్నారు. వేములవాడ పరిసర ప్రాంతాల్లో సద్దుల బతుకమ్మ పండుగ రోజులలో జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. సద్దుల బతుకమ్మ వేడుకలకు హాజరైన కేంద్ర మంత్రి బండి సంజయ్ సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు. స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ వేములవాడలో సద్దుల బతుకమ్మ సంబరాలు కనీ




విని ఎరుగని రీతిలో జరుగుతాయని ముఖ్యంగా మహిళలంతా ఎంతో సంతోషంగా జరుపుకునే పండుగ సద్దుల బతుకమ్మ రంగురంగుల పూలను పేర్చి బతుకమ్మ ఆటపాటలతో వైభవంగా జరుపుకుంటారని పేర్కొన్నారు. వేములవాడ పట్టణంలో సద్దుల బతుకమ్మ వేడుకల్లో మున్సిపల్ శాఖ అధికారులు పట్టణంలో వివిధ వాడలలో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసి బతుకమ్మ తెప్ప దగ్గర సుందరీ కరణ ఏర్పాట్లు చేశారు. వైభవంగా జరిగిన వేడుకలకు కేంద్ర మంత్రి బండి సంజయ్ స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా జిల్లా ఎస్పీ అఖిల్ మహజాన్ , ఏఎస్పి శేషాద్రిఫెడ్డి జిల్లా జడ్పీ చైర్మన్ వేములవాడ పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు రాజు మాధవి బిజెపి రాష్ట్ర నాయకులు ప్రతాప్ రామకృష్ణ బిఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గం ఇంచార్జ్ చెలిమడ లక్ష్మీనరసింహారావు అరుణోదయ సంస్కృతిక కళ అధ్యక్షురాలు విమలక్క పట్టణ మున్సిపల్ కమిషనర్ సంపత్ రెడ్డి గారు వైస్ చైర్మన్ బింగి మహేష్ మున్సిపల్ పాలక మండల్ సభ్యులు వేములవాడ పట్టణ సిఐ వీర ప్రసాద్ భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# రాయచోటిలో చేగువేరా వర్ధంతి వేడుకలు




**రాయచోటి, అక్టోబర్ 9 (నిఘా న్యూస్):** ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడియస్ యు, ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ ఆధ్వర్యంలో చేగువేరా 57వ వర్ధంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. బుధవారం వారం నాడు కడప జిల్లా కేంద్రంలో పిడియస్ యు రాయలసీమ ప్రాంతీయ కార్యాలయంలో కామ్రేడ్ చేగువేరా చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయనకు ఘనంగా విప్లవ జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న మాట్లాడుతూ చేగువేరా విద్యార్థి దశ నుంచి విప్లవభావాలకు ఆకర్షితుడి ప్రపంచ విప్లవకారులలో ప్రముఖుడుగా నిలిచాడని తెలిపారు.లాటిన్ అమెరికా దేశాలలోని బొగ్గుగని కార్మికులు, అక్కడి పేద ప్రజల అభ్యున్నతికి ఉద్యమించాడని అమెరికావంటి సామ్రాజ్యవాద దేశాలకు వ్యతిరేకంగా వీరోచిత పోరాటాలు నిర్వహించి అమెరికా ఎదురెళ్లి ప్రాణాలర్పించిన వీరయోధుడు చేగువేరా అని ఆయన ధైర్య సాహసాలను ప్రశంసించారు. చేగువేరా నేటి ప్రపంచంలోని యువతకు ఆదర్శంగా స్ఫూర్తిగా నిలిచాడని,ఆయన ఆశయ సాధనకు మనమంతా కృషిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పిడియస్ యు జిల్లా కార్యదర్శి జి.శ్రీనాథ్ యాదవ్, పివైఎల్ జిల్లా నాయకుడు ముబారక్ భాషా,పిడియస్ యు నగర నాయకులు షమీముల్లా తదితరులు పాల్గొన్నారు.



మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కూతురు శ్రేయారెడ్డి వివాహ శుభ కార్యక్రమం సందర్భంగా మాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి బుధవారం రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిని కలిసారు. వివాహానికి హాజరై వధూ వరులను ఆశీర్వదించాలని ఆహ్వాన పత్రికను అందజేశారు.

*-మల్కాజిగిరి, అక్టోబర్ 9 (నిఘా న్యూస్):*

# ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డికి ఎమ్మెల్యే శుభాకాంక్షలు



**తాండూరు, అక్టోబర్ 9 (నిఘా న్యూస్):** ప్రభుత్వ చీఫ్ విప్ గా ప్రమాణ స్వీకారం చేసిన ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డికి ఎమ్మెల్యే బి మనోహర్ రెడ్డి పూలమాలలతో, శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చందర్ నాయక్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాణిక్ రెడ్డి ఉన్నారు.

# చేగువేరా స్ఫూర్తితో.. యువత హక్కుల కోసం ఉద్యమించాలి

- విప్లవ కెరటం చేగువేరా 57 వ వర్ధంతి
- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్

**మేడిపల్లి, అక్టోబర్ 9 (నిఘా న్యూస్):** ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో బుధవారం ఉప్పల్ డిపో వద్ద చేగువేరా 57 వ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ హాజరయ్యారు. చేగువేరా చిత్రపటానికి పూలు వేసి, నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ చేగువేరా పేరు వింటేనే నరనరాల్లో చైతన్యం ప్రవహిస్తుంది. యుద్ధానికి సిద్ధమై వెన్నెముక నిటారుగా చేగువేరా అని హృదయం కలవరిస్తుంది. దేహం నలుమూలల అణువణువు నిప్పు రవ్వై వెలిగిపోతుందన్నారు. ఎర్నెస్టో చే గువేరా 1928 జూన్ 14 న అర్జెంటీనా దేశంలో రోసారియా పట్టణంలో జన్మించి బ్యూనాస్ ఎయిర్స్ యూనివర్సిటీలో మెడిసిన్ పూర్తి చేసిన అనతి కాలంలోనే లాటిన్ అమెరికా తిరిగి అక్కడున్న ప్రజలందరి బ్రతుకులు మార్చడం కోసం ఏ మెడిసిన్ ఇవ్వగలం అని మదనపడుతున్న తరుణంలో 1955 మెక్సికో క్యూబా ప్రవాస విప్లవకారుడు ఫెడల్ కాస్ట్రోతో పరిచయం ఏర్పడింది. క్యూబా విప్లవంలో డాక్టర్ గా చేరాడు. దోపిడీకి గురవుతున్న ప్రజలకు విప్లవాత్మక మెడిసిన్ అవసరమని భావించి విప్లవకారుడిగా పరిణితి చెంది విప్లవ గెరిల్లా దళానికి నాయకుడయ్యాడన్నారు. క్యూబా స్వాతంత్ర్యం కోసం ఆస్థమా వ్యాధిని సైతం లెక్క చేయకుండా చే నిజమైన గెరిల్లా నాయకుడయ్యాడు. 1959 లో ఆవిష్కృతమైన స్వాతంత్ర్య క్యూబాలో




చేగువేరా పరిశ్రమల మంత్రిగా, జాతీయ బ్యాంకు అధ్యక్షుడిగా, రక్షణ కేంద్రాల అధిపతిగా, ఆర్థిక, మైత్రి బృందాల సభ్యులుగా ఎన్నో బాధ్యతలను తన 39 ఏండ్ల ప్రాయంలోనే నిర్వహించాడు. 1965 లో క్యూబాని వదిలి ఎన్నో దేశాలను తిరిగాడు. బొలివియా ప్రజలను విముక్తి చేసే బాధ్యతని తన భుజాలపై వేసుకొని కమ్యూనిస్ట్ గెరిల్లా దళాన్ని స్వయంగా తయారు చేసుకుని విప్లవోద్యమాన్ని నిర్మించి నాయకత్వం వహించాడు. బొలివియా నియంత సైన్యాన్ని గడగడలాడించాడు. ఆ క్రమంలోనే అమెరికా సిఐఏ ఆయుధ సంపత్తు అంత బొలివియా సైన్యానికి మద్దతు పలికి కుట్రపన్ని 1967 అక్టోబర్ 9 న చే ని మట్టుబెట్టడం జరిగింది. ఆయన పోరాట స్ఫూర్తితో నేటి విద్యార్థి, యువత, విద్యా, ఉపాధి, ఆర్థిక, సామజిక అసమానతలపై పోరాటాలు కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ నాగజ్యోతి ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి చిన్న, ఎండీ అన్వర్, జిల్లా నాయకులు అరవింద్, సాయి, నర్సింహా, అవినాష్, శృతి, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు పై ఎమ్మెల్యే సమీక్ష



**వలిగొండ, అక్టోబర్ 9 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో వడ్ల కోనుగోలు విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బంది జరగకుండా వడ్లను కొనుగోలు చేయాలని పౌరసరఫరాల శాఖను ఆదేశించారు. ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వడ్ల కొనుగోల్లు సక్రమంగా జరగాలని తెలిపారు. ఒక బస్తాకు ఒక కిలో వడ్లను మాత్రమే కట్ చేయాలని తెలిపారు.ఏ గ్రేడ్ ను, ఏ గ్రేడ్ లాగానే కొనాలి. లారీలు ఆగకుండా చూడాలని మిల్లులో అన్ లోడ్ త్వరగా జరగాలని తెలియజేసారు. మొత్తం 142 కొనుగోలు కేంద్రాలు ఉన్నాయని ప్రత్యేకించి 12 సన్న వడ్లు కొనుగోలు కేంద్రాలు ప్రారంబిసున్నామని తెలిపారు. సెంటర్ ఇంచార్జ్ లు రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలని తెలిపారు. ఈకార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) బెన్ షాలోం ,సివిల్ సప్లై అధికారులు,డిస్ట్రిక్ట్ సివిల్ సప్లై ఆఫీసర్,డిస్ట్రిక్ట్ సివిల్ సప్లై మెనేజర్, జిల్లా మార్కెంటింగ్ ఆఫీసర్,డిస్ట్రిక్ట్ కోపరేటివ్ ఆఫీసర్,డీఆర్డిఏ పిడి,ఆర్టీఏ అధికారులు పాల్గోన్నారు.

# బతుకమ్మ సంబరాల్లో కలెక్టరేట్ సిబ్బంది




**మేడ్చల్ కలెక్టరేట్, అక్టోబర్ 9 (నిఘా న్యూస్):** పూలనే దేవతగా భావించి పూజించే పండుగ బతుకమ్మ పండుగ, అలాంటి బతుకమ్మ పండుగను మేడ్చల్ మల్కాజిగిరి కలక్టెట్ ఆవరణలో గత ఏడు రోజులుగా కార్యాలయ సిబ్బంది ఉత్సహాంగా జరుపుకున్నారని జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ అన్నారు. మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఎస్సీ సంక్షేమ, షెడ్యూలు తెగలు, విద్యా, పౌర సరఫరాల శాఖల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా బతుకమ్మలను తయారు చేసి కలెక్టరేట్ మహిళ అధికారులు, సిబ్బందితో కలిసి డిఆర్ఓ బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. మహిళలందరు బతుకమ్మ పాటలు పాడుతూ సంతోషాల నడుమ బతుకమ్మ ఆడి పాడారు.

# షార్ట్ ఫిలిం పోటీలకు పోలీసుల ఆహ్వానం

### జిల్లా ఎస్పీ.డాక్టర్.శబరీష్



**ములుగు, అక్టోబర్ 9 (నిఘా న్యూస్):** శాంతి భద్రతల సమాజ రక్షణలో తమ ప్రాణాలను సైతం తృనప్రాయంగా పెట్టి పోరాడి వీర మరణం పొందిన అమర పోలీసుల జ్ఞాపకార్థం అక్టోబర్ 21వ తేదీన జరుగు పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా పోలీస్ సంబంధిత అంశంపై ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిలిం తీయడానికి ఆసక్తిగల యువత ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లు ముందుకు రావాలని జిల్లా ఎస్పీ. ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ శబరీష్ మాట్లాడుతూ పోలీసుల త్యాగాలు, విధుల్లో కనబరుస్తున్న తెగువ ప్రతిభను తెలిపే విధంగా ఉండేలా తీసిన ఫోటోలు (3), తక్కువ నిడివి గల షార్ట్ ఫిలిం మూడు నిమిషాలు తీసి, మీ యొక్క పూర్తి వివరాలను ఈనెల 20వ తేదీ సాయంత్రం వరకు మీ దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ల లో, డి.ఎస్.పి కార్యాలయం ములుగులో అందజేయాలని కోరారు.తదుపరి జిల్లాస్థాయిలో సెలెక్ట్ అయిన 3 షార్ట్ ఫిలింలను స్టేట్ కాంపిటేషన్ గురించి డిజిపి ఆఫీస్ హైదరాబాద్ కు పంపడం జరుగుతుందని తెలిపారు.

# పెంచిన ఇంటి పన్నుల భారం తగ్గించాలని తీర్మానం

- పీర్జాదిగూడ మున్సిపల్ కౌన్సిల్ సర్వసభ్య సమావేశం
- 53 అంశాలతో కూడిన ఎజెండా ఏకగ్రీవంగా ఆమోదం



**మేడిపల్లి, అక్టోబర్ 9 (నిఘా న్యూస్):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ అమర్ సింగ్ అధ్యక్షతన బుధవారం సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో 53 అంశాలతో కూడిన ఎజెండాను కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించింది. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఆస్తిపన్నుల సవరణ, భువన్ సర్వే-2022 ప్రకారం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నివాస గృహాలపై ఆస్తిపన్నులు సవరణ చేయడం వలన పన్నులు పెరిగాయి. ఈ కారణంగా ఇంటి యజమానులు ఇబ్బందులు పడుతున్నారు. 2016 సంవత్సరానికి ముందు గ్రామ పంచాయతీ గృహ నిర్మాణ అనుమతి కలిగిన పాత భవనాలకు ప్లాట్ ఏరియా మార్కెట్ విలువ ప్రకారం ఆస్తిపన్ను సవరించాలని కోరారు. ఈ సవరణల వల్ల పన్ను భారం తగ్గి, ఇంటి యజమానులకు కొంత ఉపశమనం కలగవచ్చని ఆశిస్తున్నారు. పిఎంసిలో భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని నెలకొల్పాలని, ఇందుకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. పిఎంసి పరిధిలోని అన్నీ వార్డులలో వాటర్ బోర్డు విభాగము వారు ప్రస్తుతం జారీ చేస్తున్నటువంటి వాటర్ బిల్లుకు బదులుగా జి.హెచ్.ఎం.సిలో అమలవుతున్న విధముగా మీటర్ రీడింగ్ ప్రకారముగా బిల్లు అమలు చేయుటకు కమిషనర్ ను ఆదేశించారు. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న ప్రతి పార్కు నిర్వహణ మున్సిపల్ కార్పొరేషన్ తీసుకుంటుందన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న పార్కుల సంరక్షణ బాధ్యతను అమలు చేయుటకు కమిషనర్ ను ఆదేశించారు. ప్రతి రెండు డివిజన్లకు కలిపి ఒక ఫాగింగ్ మెషీన్ ఏర్పాటు చేయాలని సూచించారు. స్థానిక ఇంజనీర్ ను చెత్త రోడ్లపై శుభ్రము చేయు యంత్రమును (స్వీపింగ్ మెషిన్) ఎంగేజ్ చేయుటకు అంచనాలు తయారు చేయవలసినదిగా ఆదేశించినారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్, మున్సిపల్ కమీషనర్ త్రిలేశ్వర్ రావు, కార్పొరేటర్లు, కొ ఆప్షన్ సభ్యులు, డిఈఈ సాయినాథ్ గౌడ్, ఆర్వో శ్రీనివాస్ రెడ్డి, హెచ్ఎండబ్ల్యూఎస్ మేనేజర్, టౌన్ ప్లానింగ్ సుకన్య, విద్యుత్, మున్సిపల్, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

# తహసిల్దార్ ఇక్బాల్ కు ఘన సన్మానం



**ప్రొద్దుటూరు, అక్టోబర్ 9 (నిఘా న్యూస్):** సద్భావన సేవా సంఘం సంస్థ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక జిన్నా రోడ్డు లోని ఎంపీజే కార్యాలయంలో దువ్వూరు నూతన తహసిల్దారుగా నియమితులైన ఎండి ఇక్బాల్ ని ఘనంగా సన్మానించిన సంస్థ సభ్యులు గౌరవ అధ్యక్షులు పుల్లారెడ్డి, అధ్యక్షులు అల్లా బకాష్, సెక్రటరీ లక్ష్మిరెడ్డి,ఎంపీజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సలీం, మన ప్రజా సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఎండి అయూబ్ ఖాన్, కింగ్ బాష సన్మానించారు. అనంతరం సన్మాన సభ కార్యక్రమం లో ఇక్బాల్ మాట్లాడుతూ 1989లో నుంచి రెవెన్యూ డిపార్ట్మెంట్లో ఎంతో నమ్మకంతో పనిచేస్తూ ప్రజల మన్ననలు పొంది అంచల అంచెలుగా ఎదుగుతూ వచ్చిన తనకు ప్రస్తుతం ప్రభుత్వం దువ్వూరు తాసిల్దారుగా నియమించడం జరిగిందని వివరించారు. పదవులు హోదాలు వస్తూ ఉంటాయి కానీ ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలు తీరుస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవా రంగము అలవర్చుకున్నప్పుడే జీవితం సాఫల్యం అవుతుందని అన్నారు. ముఖ్యంగా యువత మంచి చదువులు చదివి మంచి ఉద్యోగస్తులై ప్రజలకు సేవ చేయాలని ఆయన కోరారు. కానీ ఈమధ్య యువత చెడు వ్యసనాలకు అలవాటు పడి డ్రగ్స్, గంజాయి లాంటి మత్తు పదార్థాలకు మెజార్టీ శాతం బానిసలు అవుతున్నారు. కావున యువత భవిష్యత్తుని దృష్టిలో ఉంచుకొని ఇలాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఆయన సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై నిఘా ఉంచి వారిని సరిదిద్దాల్సిన అవసరం ఎంతైనా ఉంది అన్నారు. ఈ సన్మాన సభ కార్యక్రమం ఏర్పాటు చేసిన సద్భావన సేవా సంఘం సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు టప్పా మహబూబ్ షరీఫ్, చంద్రశేఖర్, సయ్యద్, ఇస్మాయిల్, సత్తార్,రహమతుల్లా, జేఐహెచ్ అధ్యక్షులు షఫీ తదితరులు పాల్గొన్నారు.

# నిధుల దుర్వినియోగంపై ఎంపీడీవో విచారణ




**రాయచోటి, అక్టోబర్ 9 (నిఘా న్యూస్):** వీరబల్లి మండలంలో గ్రామ పంచాయతీల నిధుల దుర్వినియోగంపై వీరబల్లి ఎంపీడీవో కార్యాలయంలో అధికారుల విచారణ చేపట్టారు.వీరబల్లి మండలంలోని 12 గ్రామ పంచాయతీలలో పంచాయితీ నిధులు దుర్వినియోగంపై సెప్టెంబర్ 17న జిల్లా జాయింట్ కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన వీరబల్లి టిడిపి నాయకులు. నిధుల దుర్వినియోగంపై విచారణ చేపట్టి నివేదిక ఇవ్వాలని రాజంపేట సబ్ కలెక్టర్ ను జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ కోరారు. రాజంపేట సబ్ కలెక్టర్ ఆదేశాల మేరకు వీరబల్లి ఎంపీడీవో కార్యాలయంలో గ్రామ పంచాయతీ నిధులు దుర్వినియోగంపై విచారణ చేపట్టిన రాజంపేట డి.ఎల్.డి.ఓ నరసింహ మూర్తి గ్రామాలలో కాకుండా కేవలం ఎంపీడీవో కార్యాలయంలో ఎలా విచారణ చేపడతారంటూ విచారణ అధికారి టిడిపి నాయకులు. ఆగ్రహించారు. గ్రామాలలో పనులు చేపట్టకుండా బ్లీచింగ్ చల్లడం, పారిశుద్ధ్య పనులు చేపట్టామని, క్లాప్ మిత్రల పేరిట నిధులు దుర్వినియోగం చేశారని, పంచాయతీలకు సంబంధంలేని వీరబల్లి పంచాయతీ కార్యాలయంలో బిల్ కలెక్టర్ గా పనిచేస్తున్న నాగసురేంద్ర పేరిట సుమారు 40 లక్షలు నిధులు స్వాహా చేశారంటూ ఆరోపించారు.

# మంత్రుల పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**ఖమ్మం, అక్టోబర్ 9 (నిఘా న్యూస్):** అక్టోబర్ 11న ఖమ్మం జిల్లాలో జరిగే ఉపముఖ్యమంత్రి, మంత్రుల పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఖమ్మం, పాలేరు అసెంబ్లీ నియోజకవర్గాల్లో సమీకృత గురుకులాల సముదాయాలు నిర్మించే స్థలాలను పరిశీలించారు. పాలేరు నియోజకవర్గానికి సంబంధించి ఖమ్మం రూరల్ మండలం పోన్నెకల్లు వద్ద, ఖమ్మం నియోజకవర్గానికి సంబంధించి రఘునాథపాలెం మండలం జింకల తండా వద్ద నూతనంగా నిర్మించనున్న సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలల సముదాయ స్థలాలను కలెక్టర్ పరిశీలించి,మంత్రుల పర్యటనకు అవసరమైన ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలల సముదాయం నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఇందులో భాగంగా తొలి విడతలో జిల్లాలోని ఖమ్మం,పాలేరు, మధిర అసెంబ్లీ నియోజకవర్గాల్లో నిర్మాణాలకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. పాలేరు నియోజకవర్గానికి సంబంధించి ఖమ్మం రూరల్ మండలం పోన్నెకల్లు వద్ద, ఖమ్మం నియోజకవర్గం రఘునాథపాలెం మండలం జింకల తండా వద్ద,మధిర నియోజకవర్గం సంబంధించి బోనకల్ మండలం లక్ష్మీపురంలో సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలల సముదాయాలు నిర్మిస్తున్నామని కలెక్టర్ తెలిపారు.అక్టోబర్ 11న ఖమ్మం జిల్లాలో మంజూరైన సమీకృత గురుకులాలకు డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లు హాజరై శంకుస్థాపన చేయడం జరుగుతుందని అన్నారు.అక్టోబర్ 11న ఉదయం 9 గంటలకు పాలేరు నియోజకవర్గం,11 గంటలకు మధిర నియోజకవర్గం,మధ్యాహ్నం 2 గంటలకు ఖమ్మం నియోజకవర్గంలో శంకుస్థాపన చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు.మంత్రుల పర్యటన సందర్భంగా ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని, సభా స్థలం, సౌండ్ సిస్టం, ప్రజలకు సరిపడా కుర్చీలు, టెంట్, సభా వేదిక, పైలాన్ ఫోటో, వీడియోలతో అవగాహన ప్రదర్శన కోసం ఎల్ఈడీ ప్యానెల్ ఏర్పాటు, త్రాగునీరు సౌకర్యం, విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా వసతుల కల్పన వంటి అంశాలను ప్రత్యేకంగా పరిశీలించి ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట శిక్షణ సహాయ కలెక్టర్ మ్రిణాల్ శ్రేష్ఠ,ఎస్ఇ ఆర్ అండ్ బి హేమలత,జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, అధికారులు, తదితరులు వున్నారు.

# ప్రొద్దుటూరులో ఘనంగా బిందె సేవ మహోత్సవం



**ప్రొద్దుటూరు, అక్టోబర్ 9 (నిఘా న్యూస్):** దసరా ఉత్సవాల నిర్వహణలో రెండు మైసూర్ గా పేరు గాంచిన ప్రొద్దుటూరు పట్టణంలో నిర్వహిస్తున్న దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా ఏడవ రోజు బుధవారం సప్తమి, మూల నక్షత్రం సందర్భంగా ఉదయం అమ్మవారికి బిందె సేవ మహోత్సవం నిర్వహించారు. పట్టణంలోని మెయిన్ బజార్ లోని అమ్మవారిశాల, పట్టణ నడిబొడ్డున వున్న అగస్త్యేశ్వరాలయం, పాత మార్కెట్ లోని మహాలక్ష్మి సమేత చెన్నకేశవస్వామి ఆలయం, లలితాదేవి రతనాల వేంకటేశ్వరస్వామి ఆలయం, శాస్త్రి నగర్ లోని రాజరాజేశ్వరీ దేవి ఆలయం, వైఎంఆర్ కాలనీలోని సత్యనారాయణ స్వామి వారి ఆలయం, సాయినాథాలయం, సూపర్ బజార్ రోడ్డు లోని చౌడేశ్వరి అమ్మవారి ఆలయంలో, రామేశ్వరం లోని రామలింగేశ్వర స్వామి ఆలయంలో, అమ్మవారి శాల సమీపంలోని గౌరమ్మ కట్ట, హౌసింగ్ బోర్డు కాలనీలోని పెద్దమ్మ తల్లి ఆలయం, వినాయక నగర్ చౌడేశ్వరి అమ్మవారి ఆలయంలో ఉదయం ఆలయ మూలవిరాట్టులకు విశేష పూజలు హోమాలు నిర్వహించారు. అనంతరం మూలా నక్షత్రం సందర్భంగా అమ్మవారికి బిందె సేవ మహోత్సవం నిర్వహించారు. మధ్యాహ్నం చెన్నకేశవస్వామి ఆలయంలో, రతనాల వేంకటేశ్వరస్వామి ఆలయంలో భక్తులకు అన్నప్రసాదం అందజేశారు. పట్టణ పురవీధులలో సాగిన బిందె సేవ గ్రామోత్సవంలో ప్రజలు భాగస్వాములై కాయ కర్పూరం సమర్పించి, తమను, తమ కుటుంబాలను కాపాడాలని వేడుకున్నారు.

# మాదక ద్రవ్యాల వినియోగంపై ఉక్కు పాదం

### పాత నేరస్తులను బైండోవర్క్ చేయండి

### జిల్లా ఎస్పీ చెన్నూరు రూపేష్

**సంగారెడ్డి, సెప్టెంబర్ 9 (నిఘా న్యూస్):** జిల్లాలో మట్కా గ్యాబ్లింగ్ పై ప్రత్యేక దృష్టి సారించి అలవాటు పడిన పాత నేరస్థులను ముందస్తుగా బైండోవర్ చేయాలని జిల్లా ఎస్పీ చెన్నూరు రూపేష్ పేర్కొన్నారు. బుదవారం పోలీసు కార్యాలయం నుంచి పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ క్రైమ్ రీవ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎస్.హెచ్.ఒ.లు ప్రతి రోజు ఉదయం సిబ్బందితో రోల్ కాల్ నిర్వహించి, వారు చేయలసిన పని సూచినచాలని తెలిపారు. ఎప్పటికప్పుడు వారికి సలహాలు సూచనలు చేయాలన్నారు. ప్రతి కేసులో యస్.హెచ్.ఒ నేరస్థలాన్ని సందర్శించి, నేరస్థలం లో ఫోటోగ్రఫీ తీయించాలన్నారు. వీలైనంత తొందరగా నేరస్థలానికి చేరుకొని నేరస్థలాన్ని ప్రొటెక్ట్ చేయాలని అన్నారు. ప్రతి కేసులో నాణ్యమైన ఇన్వెస్టిగేషన్ ను త్వరితగతిన పూర్తి చేసి బాధితులకు అండగా నిలవలని ఎస్ హెచ్ఒలకు తగు సూచనలు చేశారు. ఏ కేసులో ఏ విధంగా ఇన్వెస్టిగేషన్ చేయాలని ఎస్పీ తన అనుభవ పూర్వక సలహాలు సూచనలు చేశారు. చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న కేసులను చేదించడానికి ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలన్నారు. ముఖ్యంగా గంజాయి సాగు, అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపాలని, జిల్లాలో ఎలాంటివి అక్రమ రవాణా జరగకుండా, తరచూ వెహికిల్ చెకింగ్ నిర్వహిస్తూ, అనుమానిత వెహికిల్స్ ను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సూచించారు. మట్కా గ్యాంబ్లింగ్ నిర్వాసితులపై ప్రత్యేక నిఘా ఉంచి, ముందస్తుగా బైండోవర్ చేయాలని సూచించారు. నేరాల అదుపు చేయడానికి, జరిగిన నేరాలను డిటెక్ట్ చేయడంలో సిసి కామెరాల ప్రాధాన్యతను ప్రజలకు వివరిస్తూ స్వచ్ఛందంగా సిసి కామెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా చూడాలన్నారు. ఎక్కువగా ఆత్మహత్యలకు పురుగుల మందునే వినియోగిస్తున్నారని, ఆత్మహత్యలు నివారించడానికి ఫర్టిలైజర్స్ షాప్ యజమానులతో మాట్లాడి అనుమానిత వ్యక్తులకు ఫర్టిలైజర్స్ అమ్మకుండా, రైతులకు మాత్రమే అమ్మే విధంగా గైడ్ చేయాలని సూచించారు. నూతన చట్టాల ప్రకారం అవసరం ఉన్న కేసులలో ముందస్తుగా డిఎస్పి నుండి అనుమతి పొంది ప్రథమ విచారణ చేసిన తరువాతనే కేసును నమోదు చేయాలని ఎస్.హెచ్.ఒ లకు సూచించారు.





జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతే శ్రీ లత రెడ్డిలతో కలిసి బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న గోల్నాక డివిజన్ కార్పొరేటర్ దూసరి లావణ్య గౌడ్.
– అంబర్‌పేట్, అక్టోబర్ 9( నిఘా న్యూస్):

## అక్రిడేషన్ ఇప్పిస్తానని మోసం చేసిన వ్యక్తి అరెస్టు

**వివారలు వెల్లడించిన వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి**



**వేములవాడ, అక్టోబర్ 9(నిఘా న్యూస్):** అక్రిడేషన్ పేరుతో మోసాలు చేసిన వ్యక్తిని వేములవాడ పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ వేములవాడ పట్టణం రుద్రవరం గ్రామం ఆర్ అండ్ ఆర్ కాలనీ చెందిన ఎండి యూసుబ్ గత కొన్ని సంవత్సరాల నుండి నేషనల్ ఎలక్ట్రానిక్ మీడియా రంగంలో విలేఖరిగా పనిచేస్తున్నానని, మల్యాల గ్రామనికి చెందిన రొండి చంద్రయ్య అను వ్యక్తికి, అదే రంగంలో పనిచేస్తున్న చొక్కాల వనజ,పీసరి శ్రీనివాసుల ద్వారా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా రంగంలో విలేఖరిగా చేర్పించి,అక్రిడేషన్ కార్డులు ఇప్పించి తద్వారా ప్రభుత్వం నుంచి వచ్చే బెనిఫిట్స్ పొందవచ్చని, డబుల్ బెడ్ రూమ్ లు ఇప్పిస్తానని ఆశ చూపి,అతని నుండి డబ్బులు వసూలు చేసి మోసం చేశారు.ఇదే విధంగా రామన్నపేట గ్రామానికి చెందిన ఆరుట్ల ఆది మల్లయ్యకు అసైన్డ్ భూమి ఇస్తానని డబ్బులు వసూలు చేసినారు.ఇట్టి ఫిర్యాదుపై చందుర్తి పోలీస్ స్టేషన్లో కేసు కాగా గతంలో చొక్కాల వనజ, కీసర శ్రీనివాస్ ను అరెస్టు చేసి రిమాండ్ తరలించనైనది. అప్పటి నుండి తప్పించుకుని తిరుగుతున్న ఎండి యూసుబ్ ను అదుపులోకి తీసుకొని జ్యూడిషియల్ రిమాండ్ కి తరలించడం జరిగిందని ఏఎస్పీ తెలిపారు.

## 30 సంవత్సరాలు దాటిన వారందరికీ వైద్య పరీక్షలు

**జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.పల్వన్ కుమార్**



**వికారాబాద్, అక్టోబర్ 9 (నిఘా న్యూస్):** గ్రామీణ ప్రాంతాలలో పర్యటించి, ఇంటింటికి సందర్శించి 30 సంవత్సరాలు పైబడిన వారందరికీ వైద్య పరీక్షలు నిర్వహించాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ పల్వన్ కుమార్ వైద్య సిబ్బందికి సూచించారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ పల్వన్ కుమార్ అధ్యక్షతన వైద్య సిబ్బందితో సమావేశం నిర్వహించి, అసంక్రమిత వ్యాధుల నియంత్రణను అనుసరించి శిక్షణ కార్యక్రమం నిర్వహించి, అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధుమేహం, రక్తపోటు, క్యాన్సర్, గుండె జబ్బులు, తదితర వ్యాధుల బారిన పడి ప్రజలు మృత్యువాత పడుతున్నారు కావున, అసంక్రిమత వ్యాధుల నియంత్రణ నిమిత్తం 30 సంవత్సరాల పైబడిన వారికి పైన సూచించిన వ్యాధులు తీవ్రతరం కాకుండా, ప్రాథమిక దశలోనే వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించి, వారికి అవసరమగు మాత్రలు పంపిణీ చేయాలని వెల్లడించారు. అసంక్రిమత వ్యాధులనుంచి మరణాలు జరగకుండా చూడడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్సిడి ప్రోగ్రాం అధికారిణి నిరోషా, డెమో వి.శ్రీనివాసులు, డాక్టర్లు, ఎం ఎల్ హెచ్ పి లు, ఆరోగ్య కార్యకర్తలు, డాటా ఎంట్రీ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## మద్యం షాపుల దరఖాస్తు గడువు పెంపు



**మర్రిపాడు, అక్టోబర్ 9 (నిఘా న్యూస్):** ఉదయగిరి ఎక్స్చేంజ్ పరిధిలోని మర్రిపాడు మండలంలో ఐదు బ్రాందీ షాపులకు గాను బుధవారం వరకు 39 దరఖాస్తులు వచ్చాయని, టెండర్ల గడువు పరిమితిని కరెండు రోజుల వరకు పొడిగించామని ఉదయగిరి ప్రొహిబిషన్,ఎక్సైజ్ సీఐ తన్నీరు లక్ష్మణ్ స్వామి తెలిపారు. ఈ సమాచారాన్ని అవసరమైన వారు గమనించిఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

అంతరించి పోయిన...

# సంస్కృతికి అంకురార్పణ చేసిన చిన్నారులు



**శ్రీకాకుళం, అక్టోబరు 9 (నిఘా న్యూస్):** 30 సంవత్సరాల క్రితం ఎప్పుడో మన చిన్నప్పుడు పాఠశాల ఉపాధ్యాయులు పిల్లలతో కలసి బాణాలతో పువ్వులు విసిరి దసరా పాటలతో వీధుల్లో తిరిగితే గ్రామస్తులు పిల్లలను తమ ఇంటివద్దకు పిలిపించుకొని దసరా పాటలు పాడించుకొన్నారు. చిన్నారుల దీవెనలు పొందితే సిరిసంపదలు, భోగభాగ్యాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లుతారని విశ్వసించి తనకు కావలసిన పాటలు పాడించుకొని పిల్లలకు ఫలహారాలు, కానుకలు ఇచ్చేవారు. కానీ ఈ ఆధునిక కృత్రిమ మేధ, చరవాణి యుగంలో పాత సంస్కృతి సంప్రదాయాలు మరుగున పడిపోయాయి.వాటిని వెలికితీసి కోటబొమ్మాళి మండలం కొత్తపల్లి జెడ్.పి.హెచ్.ఎస్. చెందిన విద్యార్థులు సరస్వతీ పూజ అనంతరం నేటి కాలంలోని ఆధునికతను దసరా పాటలకు జోడిస్తూ సామాజిక చైతన్యం కలిగించేలా సీతమ్మవాకిట్లో సిరిమల్లె చెట్టు, మాయమైపోయాడు మనగాంధీ తాత, కొత్తపల్లి లోన భాగోతలాట, సారాలు తాగొద్దు ఖైనీలు వద్దు, చెప్పవే చెల్లమ్మ మన అమ్మకు, ఏమిరా కృష్ణయ్య ఇంత ఆగడము అంటూ 16రకాల పాటలను వీధులలో వేషధారణలో తిరిగి పూలతో బాణాలు వేసి ఆకట్టుకున్నారు. చిన్నారులను మెచ్చి ఇచ్చిన మిఠాయిలు, పప్పు బెల్లాలు, కానుకలను తాము సంగీత, క్రీడా సామగ్రి కొంటామని విద్యార్థి నాయకులు దుర్గా ప్రసాద్, కవిత, శిరీషలు తెలియజేశారు. అలాగే వీధుల్లో పిల్లలతో హెచ్.ఎం.జే.గోవిందరావు, ఉపాధ్యాయులు షణ్ముఖ రావు,గోపి, రాము, అప్పలనాయుడు, గ్రామస్తులు, పిల్లల తల్లి దండ్రులు పాల్గొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు మరల నేటి తరం లో కూడా చూడటం మాకు కొత్త అనుభూతి ఇచ్చిందని పలువురు ప్రశంసించారు.

# పోలీసుల సేవలు మరింత వేగవంతం

**అధికారులు, సిబ్బందికి ట్యాబ్, డెస్క్ టాప్ లు అందజేసిన సీపీ సుధీర్ బాబు**



**మల్కాజిగిరి, అక్టోబర్ 9 (నిఘా న్యూస్):** రాచకొండ కమిషనరేట్ పరిధి స్పెషల్ బ్రాంచ్ సిబ్బందికి విధి నిర్వహణ సులభతరమయ్యేలా టాబ్లెట్లు, డెస్క్ టాప్ కంప్యూటర్ల వంటి సాంకేతిక పరికరాలను రాచకొండ కమిషనర్ సుదీర్ బాబు సిబ్బందికి అందజేశారు. బుధవారం అధికారులు సిబ్బందితో కమిషనర్ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ రాచకొండ స్పెషల్ బ్రాంచ్ విభాగం అద్భుతంగా పని చేస్తోందని, వివిధ విభాగాలకు క్షేత్రస్థాయి సిబ్బందికి అవసరమైన తోడ్పాటు అందిస్తూ నేరశాతం తగ్గింపునకు కృషి చేస్తోందని పేర్కొన్నారు.

పాస్ పోర్ట్ వెరిఫికేషన్, జాబ్ వెరిఫికేషన్, పోలీస్ క్లియరెన్స్ సర్టిఫికెట్స్ వంటి అనుమతుల జారీలో సమర్థవంతంగా వేగవంతంగా పని చేస్తోందని పేర్కొన్నారు. స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది మరింత సమర్ధవంతంగా పనిచేసేందుకు వారికి విధి నిర్వహణ మరింత సులభతరం అయ్యేందుకు అవసరమైన సాంకేతిక తోడ్పాటు అందించే ఉద్దేశంతో స్పెషల్ బ్రాంచ్ జోన్ల అధికారులు వివిధ విభాగాల సిబ్బందికి ట్యాబ్లెట్లు, లాప్ టాప్ లు, కంప్యూటర్లు, టీవీలు కలర్ జిరాక్స్ ప్రింటర్లు, స్కానర్లు, హార్డ్ డిస్కుల వంటి అత్యాధునిక సాంకేతిక పరికరాలను అందజేశారు. స్పెషల్ బ్రాంచ్ అధికారులు సిబ్బంది ఇక మీదట మరింత సమర్థవంతంగా పనిచేయాలని ఈ సందర్భంగా కమిషనర్ సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిసిపి ఎస్బి కరుణాకర్, ఏసీపి శ్రీధర్ రెడ్డి, ఇన్స్పెక్టర్లు అశోక్, మన్మోహన్, స్వామి, వెంకటేశ్వర్లు, మహేందర్ రెడ్డి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# విజయవంతంగా శ్రీవారి గరుడ సేవ

**• సిబ్బంది సమన్వయంతో భక్తులకు సంతృప్తికర దర్శనం • అధికారులతో సమావేశంలో టీటీడీ ఈఓ జె.శ్యామలరావు**



**తిరుమల, అక్టోబర్ 9 (నిఘా న్యూస్):** శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో కీలక ఘట్టమైన గరుడ వాహన సేవను టీటీడీ అధికారుల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించామని టీటీడీ ఈఓ జె.శ్యామల రావు తెలియజేశారు. అడిషనల్ ఈఓ వెంకయ్య చౌదరితో కలిసి ఆయన రాంభగిచా రెస్ట్ హౌస్ వద్ద టీటీడీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని శాఖలు బాగా పనిచేశాయని అభినందించారు.ఆరోగ్యశాఖ మరింత మెరుగైన చర్యలు తీసుకోవాలన్నారు. గరుడ సేవకు చేసిన స్ఫూర్తితోనే పనిచేసి బ్రహ్మోత్సవాలను విజయవంతంగా పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. మధ్యాహ్నం సమయంలో ఎండలు తీవ్రత అధికంగా ఉందని, బ్రహ్మోత్సవాలకు వచ్చే గ్యాలరీల్లోని భక్తులు ఎండకు ఇబ్బంది పడకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అడిషనల్ ఈఓ సీహెచ్.వెంకయ్య చౌదరి మాట్లాడుతూ ప్రతి వాహన సేవను కూడా గరుడ సేవ లానే భావించి సేవలు అందించాలన్నారు. రాబోయే రోజుల్లో గ్యాలరీల వద్ద మరిన్ని శాశ్వత మరుగుదొడ్లను నిర్మిస్తామన్నారు. భక్తుల సౌకర్యార్థం మాడ వీధుల్లో మరో వందేళ్లకు సరిపడా మాస్టర్ ప్లాన్ రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టీటీడీ జేఈఓలు గౌతమి, వీరబ్రహ్మం, సీవీ ఆండ్ ఎస్వో శ్రీధర్, సిఈ సత్యనారాయణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## అమెరికాలో బతుకమ్మ సంబరాలు

**వరంగల్, అక్టోబర్ 9 (నిఘా న్యూస్):** అమెరికన్ రాయల్ ప్యాలెస్ పినిక్స్ హరి జోన్‌లో తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం బతుకమ్మ దసరా సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సంబరాల్లో వేల మంది మహిళలు తెలుగింటి ఆడపడుచులు పాల్గొన్నారు. గ్రూప్ వారిగా ఎత్తైన బతుకమ్మలను తయారుచేసి పోటీల్లో పాల్గొన్నారు. మొదటి బహుమతి త్రిపుర సుందరి బతుకమ్మ గ్రూప్ వారికి ప్రథమ బహుమతి లభించినది. వీరికి తెలుగు అసోసియేషన్ కమిటీ సభ్యులు ప్రథమ బహుమతి అందించారు. ఈ కార్యక్రమంలో మహిళలు అత్యధికంగా పాల్గొని చిన్న పెద్ద కుటుంబ సభ్యులు సంబరాలు జరుపుకున్నారు.

తిరుమల బ్రహ్మోత్సవాలలో... 46వేల మంది పిల్లలకు

# జియో ట్యాగింగ్

**నిమిషాల వ్యవధిలో తప్పిపోయిన పిల్లల ఆచూకీ లభ్యం**



**తిరుమల, అక్టోబర్ 9 (నిఘా న్యూస్):** శ్రీవారి బ్రహ్మోత్సవాలలో జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఆదేశాల మేరకు పోలీస్ కంట్రోల్ రూమ్ ఇంచార్జ్ అదనపు ఎస్పీ సౌజన్య ఆధ్వర్యంలో తిరుమలలో జియో ట్యాగింగ్ టీంలు హెల్ప్ డిస్క్ లను ఏర్పాటుచేసి, చిన్నపిల్లలు/వయోవృద్ధులు తప్పిపోకుండా గట్టి భద్రతా చర్యలు చేపట్టారు. చైల్డ్ ట్యాగ్ టీం పోలీసులు జియో టాగింగ్ ద్వారా బాలిక తల్లిదండ్రులను కేవలం 20 నిమిషాల వ్యవధిలోనే గుర్తించారు. స్థానిక పోలీస్ కంట్రోల్ రూమ్ లో జిల్లా ఎస్పీ పిల్లలను వారి తల్లిదండ్రులకు సురక్షితంగా అప్పగించారు. బుధవారం మధ్యాహ్నం రెండు గంటల వరకు జియో ట్యాగింగ్ టీం సుమారు 46 వేల మంది పిల్లలకు జియో ట్యాగ్ లను అమర్చారు. చిన్నారుల తల్లిదండ్రులు శ్రీవారి బ్రహ్మోత్సవాలలో పోలీసుల పనితీరును, జిల్లా ఎస్పీని ప్రశంసిస్తూ,ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పోలీస్ కంట్రోల్ రూమ్ అడిషనల్ ఎస్పీ సౌజన్య ని,చైల్డ్ ట్యాగ్ టీం సీఐ శ్రీనివాస్,ఎస్ఐలు స్వప్న,కృష్ణ పావని, చైల్డ్ ట్యాగ్ టీం పోలీసులను జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడును అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు వెంకట్రావు పరిపాలన,సౌజన్య కంట్రోల్ రూమ్ ఇంచార్జ్,చైల్డ్ ట్యాగ్ టీం సీఐ శ్రీనివాస్,ఎస్ఐలు స్వప్న, కృష్ణ పావని మరియు చైల్డ్ ట్యాగ్ టీం పోలీసులు పాల్గొన్నారు.

## తెలుగు ఉపాధ్యాయుడికి లెఫ్టినెంట్ హోదా ప్రధానం



**చంద్రగిరి, అక్టోబర్ 9 (నిఘా న్యూస్):** పాకాల మండలం పాకాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు ఉపాధ్యాయులుగా, పి.ఆర్.ఓగా విధులు నిర్వహిస్తున్న కె.ఈశ్వర్ బాబుకు మహారాష్ట్ర లోని నాగపూర్ లో బుధవారం లెఫ్టినెంట్ హోదా ప్రదానం చేశారు.ఎన్.సి.సి కేర్ టేకింగ్ ఆఫీసర్ గా 75 రోజులు మహారాష్ట్రలోని నాగపూర్ లో ఎన్.సి.సి ఆఫీసర్స్ ట్రైనింగ్ అకాడమీలో శిక్షణ పొందారు.వివిధ పరీక్షల్లో ప్రతిభ చూపిన కారణంగా లెఫ్టినెంట్ హోదా లభించిందని పేర్కొన్నారు.ఎన్.సి.సి ఆఫీసర్ ట్రైనింగ్ అకాడమీ కమాండెంట్ మేనేజర్ జనరల్ కపిల్ జీత్ సింగ్ రాథోడ్ సమక్షంలో ఈ లెఫ్టినెంట్ హోదా ప్రదానం చేశారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కె.ఈశ్వర్ బాబును కళాశాల ప్రిన్సిపాల్ ఏ.మొహిద్దీన్ భాష,సహచర అధ్యాపకులు అభినందించారు.

# కొడంగల్‌లో ఫార్మాసిటీకి బిఆర్ఎస్ వ్యతిరేకం

- **ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం**
- **ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి అరెస్ట్**



**షాద్‌నగర్, అక్టోబరు 9(నిఘా న్యూస్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్‌లో ఫార్మసిటీపై వస్తున్న అనుమానాలను ప్రజలకు రైతులకు నివృత్తి చేయాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. కొడంగల్ ఫార్మా సిటికల్ భూములపై రైతుల పక్షాన పాదయాత్ర పై జరిగిన అంశంలో బుధవారం ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డిలను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, తదితరులను వేరువేరు పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఈ అంశాన్ని ఉద్దేశించి ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజక వర్గంలో ఏర్పాటు చేయతలపెట్టిన ఫార్మాసిటీని అడ్డుకునేందుకు బాధిత రైతుల తరపున బీఆర్ఎస్ నేతలు సన్నద్ధమయ్యారని తెలిపారు. ఇప్పటికే పలు దఫాలుగా ఆందోళనలు, నిరసనలు చేపట్టిన కొడంగల్ నియోజకవర్గంలోని దుద్యాల మండలం లగచర్ల, హకీంపేట, పోలేపల్లి, ఆర్బీతండా, పులిచర్లకుంటతండా, ఈర్లపల్లి తండాకు చెందిన పలువురు రైతులు ఉద్యమాన్ని ఉధృతం చేయాలని నిర్ణయించారని వారికి బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతు అందజేస్తుందని అన్నారు.

ఫార్మాసిటీ బాధిత రైతులు, నాయకులతో సమావేశమై పాదయాత్ర తదితర అంశాలకు సంబంధించి చర్చించబోతున్నట్టు తెలిపారు. గతంలో యాచారం, కందుకూరు మండలాల్లో అప్పటి ప్రభుత్వం హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ పేరుతో ఏర్పాటుకు ప్రయత్నించగా.. వారు ఎంచుకున్న ఉద్యమ కార్యాచరణ, అడ్డుకున్న విధానం, నష్టపరిహారం, వ్యతిరేక ఉద్యమాలపై ఆరా తీస్తామని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ కొడంగల్ నియోజకవర్గంలో ఫార్మాసిటీ ఏర్పాటును అడ్డుకుంటామని స్పష్టంచేశారు. గోబ్యాక్ ఫార్మా అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. పచ్చని పంట పొలాల్లో ఫార్మా విషం ఏంటని ప్రశ్నించారు. కొడంగల్‌లో ఫార్మాను అడ్డుకొని తీరుతామని స్పష్టం చేశారు. పోలీసుల అరెస్టులతో తమ న్యాయ పోరాటం ఆపలేరని నవీన్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. అనంతరం పోలీసులు నవీన్ కుమార్ రెడ్డి తదితరులను అదుపులోకి తీసుకొని వారిని తరలించారు. కొడంగల్ సెగ్మెంట్‌లో 1,375 ఎకరాల్లో ఫార్మాసిటీ ఏర్పాటు చేస్తామని ఇప్పటికే సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించిన విషయం తెలిసిందే.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com